# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 02 సెప్టెంబర్ 2023


## టీటీడీ బోర్డు మెంబర్ మాసీమ బాబును కలిసి

### శుభాకాంక్షలు తెలిపిన ఆర్యవైశ్య సంఘం నాయకులు



కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబరుగా నియమించబడిన మాసీమ బాబును (వెంకట సుబ్బారెడ్డి) కడప ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మునగా శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు తల్లం వెంకట సతీష్, సెక్రటరీ యాదాల వెంకటరమణయ్యలు కలిసి శుక్రవారం మాసీమ బాబు ఇంటికి వెల్లి ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## కవితా సరోవరం పుస్తకావిష్కరణ



వైవీయూ సెప్టెంబర్ 1, ప్రభాతవార్త

సంగీత విద్వాంసుడు టీవీ సుబ్బారావుపై రాసిన సంగీత ప్రస్థానం, కవితలు, గజల్స్ తో కూడిన నా కవితా సరోవరం పుస్తకాలను ప్రతి ఒక్కరూ చదివి ఆదరించాలని జిల్లాకు చెందిన అన్నమయ్య ఆర్ట్స్ అకాడమి అధ్యక్షులు గంగుల రామచంద్రారావు తెలిపారు. శుక్రవారం కడప నగరంలోని తన స్వగృహంలో నూతన పుస్తకాలను తన కుటుంబ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప కు చెందిన ప్రముఖ విద్వాంసుడు టీవీ సుబ్బారావు సంగీతంలో అత్యున్నతమైన శిఖరాలను అధిరో హించి అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా ఆయన పేరుగాంచి జిల్లా ఖ్యాతిని నలుదిశలా చాటారని తెలిపారు. అన్నమయ్య కీర్తనల గురించి ప్రత్యేక పరికరంపై ఆయన ప్రతిభ దేశ వ్యాప్తంగా తెలిసి వచ్చిందన్నారు. నా కవితా సరోవరం పుస్తకంలో దేశభక్తికి సంబంధించి కవితలతో పాటు కరోనా ముడిపడిన కవితలు, గజల్స్ ప్రత్యేక ఆకర్శణగా నిలిచాయన్నారు. అటువంటి పుస్తకాలను ఉప ముఖ్యమంత్రి అంజద్బాష ఆవిష్కరిం చడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రామచంద్రారావు, డాక్టర్ పెన్నాసగర్, వంశి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వినికిడి యంత్రాలు పంపిణీ చేసిన డిప్యూటీ సిఎం అంజాద్‌బాష



కడప సెప్టెంబర్ 1, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్ బి అంజద్ భాష అన్నారు. శుక్రవారం స్థానిక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో (పాత మున్సిపల్ ఆఫీసు) వినికిడి యంత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్ బి అంజద్ భాష మాట్లాడుతూ .... పేద ప్రజలకు ఏ ఆరోగ్య సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకొని వస్తే తగు పరిష్కార చర్యలు ఉంటామని అన్నారు. పేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్రం ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలవెన్నంటి ఉంటుందని తెలిపారు. కడప నగరం రామరాజు పల్లి కి చెందిన షేక్ బీబీజాన్, సగిలి మేరమ్మ, షేక్ జీవలి, షేక్ మబూ షరీఫ్, అమ్మనమ్మ లు తమకు వినికిడి యంత్రాలు అవసరమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రిని ఆశ్రయించగా ఆయన వెంటనే స్పందించి వారికి వినికిడి యంత్రాలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్బి అంజాద్ బాషా చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్బి అంజాద్ బాషా తోపాటు స్థానిక కార్పొరేటర్ షేక్ మహమ్మద్ షఫీ, మార్కెట్ యార్డ్ చైర్మన్ బంగారు నాగయ్య యాదవ్, నాయకులు నారపరెడ్డి సుబ్బారెడ్డి, రిజ్వాన్, శివా రెడ్డి, రాజా, శ్రీరాములు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.






## రైతుల శ్రేయస్సు కోసం విశేష కృషి చేస్తున్న ముఖ్యమంత్రి

### ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, కలెక్టర్లు విజయరామరాజు, గిరీష





రాయచోటి సెప్టెంబర్ 1, ప్రభాతవార్త

రైతు బాగుంటే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అధిక నిధులు ఖర్చు చేస్తూ వారి అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ పేర్కొన్నారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వరుసగా ఐదవ ఏడాది మొదటి విడతగా కౌలు రైతులకు వైఎస్సార్ రైతు భరోసా మరియు 2023 మే నుండి ఆగస్టు నెల వరకు కురిసిన అధిక వర్షాలకు నష్టపోయిన రైతన్నలకు ఇన్పుట్ సబ్సిడీ రైతుల ఖాతాలకు జమ చేసే బృహత్తర కార్యక్రమాన్ని ముఖ్యమంత్రివర్యులు ప్రారంభించారు.

అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు పంజం సుకుమార్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష, లక్కిరెడ్డి పల్లె ఎంపిపి సుదర్శన్ రెడ్డి, వ్యవసాయ శాఖ జెడి చంద్రనాయక్, జిల్లా హార్టికల్చర్ అధికారి రవిచంద్రబాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... రైతు బాగుంటే దేశం అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతో రైతు సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషి చేస్తుందన్నారు. ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో రైతులకు అధిక నిధులు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. రైతులు పంట వేసి పోయినట్లయితే వెంటనే వారికి ఇన్సూరెన్స్ ద్వారా నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు.రైతులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధి చెందాలన్నారు. ఎమ్మెల్యే గడుకోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విశేష కృషి చేస్తున్నారన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా గ్రామాల్లోనే సబ్సిడీ విత్తనాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం రైతుల కోసం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధి చెందాలన్నారు. అనంతరం ముఖ్య అతిథుల చేతుల మీదుగా అన్నమయ్య జిల్లాలోని 1280 మంది కౌలు రైతులకు వైయస్సార్ రైతు భరోసా కింద 96 లక్షల రూపాయలు మెగా చెక్కు, మరియు ఖరీఫ్ 2023 మే నుండి ఆగస్టు నెల వరకు కురిసిన అధిక వర్షాలకు నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ 1326 మంది రైతులకు 2.12 కోట్ల రూపాయల మెగా చెక్కులను రైతులకు అందజేశారు.

**రైతుచల్లగా ఉంటేనే.... : కలెక్టర్ విజయరామరాజు**

రాజ్యం సుభిక్షంగా ఉంటుందని నమ్మిన రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పాటు పడుతోందని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అన్నారు. శుక్రవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి కౌలు రైతులకు పిఎం కిసాన్ "వైఎస్ఆర్ రైతు భరోసా" 5వ ఏడాది మొదటి విడత ఆర్థిక సాయంతో పాటు, 2023 మే- జూన్ మాసాలకు సంబంధించి పంటల నష్టానికి ఇన్ పుట్ సబ్సిడీ మొత్తాన్ని.. కంప్యూటర్ బటన్ నొక్కిరైతుల ఖాతాలకు నేరుగా బదిలీ చేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ విసి హాలు నుండి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తో పాటు..కడప నగర మేయర్ కె.సురేష్ బాబు, ఎమ్మెల్సీలు రామచంద్రా రెడ్డి, రమేష్ యాదవ్, మైదుకూరు ఎమ్మెల్యే రఘు రామిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ విజయ్ రామరాజు ముఖ్య అతిథులతో కలిసి.. జిల్లాలో పిఎం కిసాన్ "వైఎస్ఆర్ రైతు భరోసా" ద్వారా వరుసగా 5వ ఏడాది మొదటి విడతగా.. జిల్లాలో 1767 మంది రైతులకు గాను.. రూ. 1,32,52,500 లతో పాటు 1,435 మంది రైతులకు రూ.2.026 కోట్ల ఇన్ పుట్ సబ్సిడీ మొత్తాన్ని మెగా చెక్కు రూపంలో రైతులకు అందజేశారు.






## టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి

### మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి



రాయచోటి సెప్టెంబర్ 1, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ తోనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి తెలిపారు. రాయచోటి పట్టణం చెన్నముక్కపల్లె పంచాయితీ దూళ్ళ వారి పల్లె లో పర్యటించారు. ఇంటి ఇంటికి తిరుగుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొదటి మేనిఫెస్టో లో ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరించారు. 40 సంవత్సరాల లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే రాష్ట్రం అన్ని రంగాలలో పురోభి వృది సాధించిందని తెలిపారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం టిడిపి ఎనలేని కృషి చేస్తున్నదని పేర్కొన్నారు .ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి అన్యాయం జరుగుతున్నదని విమర్శించారు. ఈ ప్రభుత్వంలో పేద ప్రజలు బతికే పరిస్థితులు లేరన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని తెలిపారు రాష్ట్రంలో హరిజన గిరిజన బలహీన మైనార్టీ వర్గాల ప్రజలు తెలుగుదేశం వైపు ఉన్నారని వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీతో తెలుగుదేశం విజయం సాధిస్తుందన్నారు కరెంటు చార్జీలు బస్ చార్జీలు ఇంటి పన్ను నీటి పన్ను చెత్త పన్ను మైనింగ్ పన్ను పేద ప్రజల నడ్డి విరిచారని రమేష్ కుమార్ రెడ్డి ఆరోపించారు ప్రతిపక్ష పార్టీల మీద అక్రమ కేసులు బనాయించడం ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నైజం అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ భాష, రూరల్ అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, రాజన్న, వెంకటసుబ్బయ్య,కిషోర్ , సతిష్, రామయ్య,గడికోట సుధాకర్ ,బాబ్జి,రసూల్ ,నూరుద్దిన్, మాబుల్లి ఖాన్, రఫీ, గంగయ్య పాల్గొన్నారు.






## విద్యుత్‌స్టేషన్‌ను ముట్టడించిన ప్రజలు



వీరబల్లి సెప్టెంబర్ 1, ప్రభాతవార్త

మండలంలో 15 రోజు లుగా కొనసాగుతున్న విద్యుత్ కోతలతో తాము సాగుచేసిన పంట లు ఎండిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తూ మండలంలోని వంగి మల్ల, సోమవారం పంచాయతీలకు చెందిన రైతులు శుక్రవారం మండలంలోని ఉప్పరపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ముట్టడించారు. ఈ ముట్టడిలో గొల్లపల్లి, పెద్దూర్ కస్బా, పెద్దమాది పల్లి, సాకలపల్లి, వనం కాడపల్లి, రామన్న వారి పల్లి, టెంకాయ చెట్లపల్లి, దుగనపల్లి, నాగిరెడ్డి గారి పల్లి, ఆర్ఎం రెడ్డి గారి పల్లి, రాచపల్లి, గుట్ట కింద, కళ్ళే వాళ్ళపల్లి, నాయనవారి పల్లి, గ్రామాలకు చెందిన రైతులు సబ్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ గత 15 రోజుల నుండి విద్యుత్ కోతలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. తాము సాగు చేసిన ఆరుతడి పంటలు ఎండిపోతున్నాయని వాపోయారు. విషయం తెలుసుకున్న ఎలక్ట్రికల్ ఏడిఈ రామచంద్ర రెడ్డి వెంటనే అక్కడికి చేరుకుని రైతులతో మాట్లాడుతూ ఈ మధ్యలో విద్యుత్ కోతలు రావడం నిజమే అన్నారు. విద్యుత్ కోతులు ఎప్పుడొస్తాయో ఎప్పుడు పోతాయనేది తమకు కూడా తెలియదు అన్నారు. ఈ సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు విద్యుత్ కోత రాకుండా చూస్తామన్నారు. అనంతరం అక్కడ చేరుకున్న పోలీసులు ప్రజలకు నచ్చజెప్పి ఆచంట నుంచి పంపించేశారు. ఈ కార్యక్రమంలో జనార్దన్ రెడ్డి, కోటయ్య, అహ్మద్ బాషా, వెంకటరామ రాజు, సహదేవ, నారాయణరెడ్డి, రవీంద్రారెడ్డి, ఆంజనేయ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, గౌస్ మోదీన్, తోపాటు 100 మంది రైతులు పాల్గొన్నారు.

## వరిపంట సాగుకు 9గంటల విద్యుత్ సరఫరా చేయాలి

### నిరసన తెలుపుతున్న రాచపల్లి గ్రామం టిడిపి నాయకులు



రామాపురం సెప్టెంబర్ 1, ప్రభాతవార్త

వరి పంట సాగుకు 9 గంటలు పాటు విద్యుత్తు సరఫరా సక్రమంగా ఇవ్వాలని లేకుంటే నిరసన కార్యక్రమం చేపడతామని రాచపల్లె టిడిపి నాయకులు మదన మోహన, రవికుమార్, చాన్ భాష, రాజా, గంగిరెడ్డి, యువరాజు, రవీంద్ర రెడ్డి, సుబ్బరామ,నాగేందర్ రెడ్డి, జయన్నలు అన్నారు. మండలంలోని రాచాపల్లి పంచాయతీ లోని రైతు వీర నాగయ్య సాగుచేసిన వరి సాగు పంటలో వారు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో రాచపల్లె గ్రామంలో 100 ఎకరాలు పైగా వరి పంట సాగు చేశారని ఈ వరి పంట సాగు కోసం రైతులు ఎకరాకు రూ 30 వేలు నుంచిరూ 40 వేల వరకు ఖర్చు చేసి పంట సాగు చేస్తే ప్రభుత్వం 9 గంటల కరెంట్ అని కనీసం మూడు గంటలకు కూడా సక్రమంగా వదలకు పోవడంతో పంట పూర్తిగా ఎండిపోయిందని వారు అన్నారు. పంట సాగు సమయంలో 9 గంటల పాటు విద్యుత్ కరెంటు సరఫరా చేస్తే పంట చేతికి వస్తుందని లేని పక్షంలో పంట ఎండిపోయే దశలో ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రోజుకు మూడు గంటలు విద్యుత్ వదిలి ఎల్ .ఆర్ అంటూ అధికారులు చెబుతున్నారని వారు అన్నారు. ఈ విషయంపై అధికారులు 9 గంటలకు విద్యుత్ సరఫరా చేయకపోతే నిరసన చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. సక్రమంగా కరెంటు ఇవ్వకపోతే నిరసన కార్యక్రమాలు రోజు కొనసాగిస్తామని వారు ఆన్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి రైతులను మూడు గంటలు కాకుండా తొమ్మిది గంటలు విద్యుత్తు సరఫరా సక్రమంగా వచ్చే విధంగా చూడాలని నాయకులు రైతులు కోరారు.


మానవ హక్కుల జిల్లా కార్యాలయం ప్రారంభం 2లో

వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసిన రాష్ట్ర ప్రభుత్వం: బిజెపి 3లో

గిరిజనాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న సీఎం వైఎస్.జగన్ 2లో

## శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో పూజలు

ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త



షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహూ గారపాటి, హరీష్ పెద్ది నిర్మాతలుగా యంగ్ డైనమిక్ డైరెక్టర్ రైటర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో సంగీత మాంత్రికుడు ఎస్ఎస్ థమన్ సంగీత సారథ్యంలో , హిందూపురం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ నటిస్తున్న మరో సంచలన సూపర్ హిట్ చిత్రం బిభగవంత్ కేసరిలోని గణపతి పాట నేడు విడుదలవుతున్న సందర్భంగా అభిమాన నాయకుడు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు, నందమూరి అభిమానసంఘాల రాష్ట్రకన్వీనర్ అనంతపురం జగన్ సూచనలను పాటిస్తూ ఉభయ తెలుగురాష్ట్రాల్లోని అన్ని గణపతి ఆలయాల్లో పూజలు చేశారు. కార్యక్రమంలో నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, ఉపాధ్యక్షులు సిజె వెంకటసుబ్బయ్య,ప్రధాన కార్యదర్శులు సింహ్ శేఖర్ యాదవ్, డా.మచ్చా నాగభూషణం(అఖండ), గండికోట సయ్యద్ చాంద్ బాష, తెలుగుదేశంపార్టీ కడప పార్లమెంటరీ యస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి యమ్.మల్లికార్జున,తెలుగుదేశంపార్టీ యస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి నాసారి లక్ష్మీనరసింహ,ఆలయ అర్చకలు తులసీశ్వరయ్య స్వామిలతో పలువురు నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

## సీఎం బామ్మర్ది అని ఇంతా అత్యుత్సాహమా

కడప ఎడ్యుకేషన్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:



వైయస్ఆర్ సీఎం బామ్మర్ది ఈసీ సురేంద్రరెడ్డిని యూజీసీ నిబంధనలకు వ్యతిరేకంగా ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా అసిస్టెంట్ ప్రొఫెసర్గా ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా అసిస్టెంట్ ప్రొఫెసర్గా నియమించడం పట్ల ఆయనను తొలగించాలని కోరుతూ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పీజీలు, పీహెచ్డీలు, సెట్, నెట్లు పూర్తి చేసుకొని అసిస్టెంట్ ప్రొఫెసర్గా నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తూ ఉంటే అన్ని నిబంధనలను తుంగలో తొక్కి వైవీయూ ఉపకులపతి చింతా సుధాకర్ గత పాలక మం డలి సభ్యులు, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ హేమచంద్రారెడ్డి ద్వారా ఎటువంటి నోటిఫికేషన్ లేకుండా అక్రమ పద్ధతిలో కేవలం సీఎం బామ్మర్ది కాబట్టే అసిస్టెంట్ ప్రొఫెసర్గా నియమించారని ప్రస్తుతం అక్రమంగా అసిస్టెంట్ ప్రొఫెసర్గా కొనసాగుతున్న ఈసీ సురేంద్రనాథ్రెడ్డి, వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ యూని వర్సిటీ రిజిస్ట్రార్ అనర్హుడని అయినా కూడా ఆ విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆంజనేయ ప్రసాద్ ఎలా కొనసాగిస్తున్నారని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఏడీఎస్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.అంకన్న, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్, టీఎన్ఎస్ఎఫ్ కడప పార్లమెంటరీ జిల్లా ఉపాధ్యక్షులు భరత్కుమార్, ఎన్ఎస్యూఐ జిల్లా అధ్యక్షుడు మామిళ్ల బాబు, పీఎస్యూ జిల్లా కార్యదర్శి సీపీ నాగేంద్ర, డీవైఎఫ్ఐ నగర అధ్యక్షుడు ఎస్.షాకీర్ హుసేన్, నిరుద్యోగ పోరాట సంఘం నాయకులు శ్రీనివాసరెడ్డి, విద్యార్థి యువజన సంఘాల నాయకులు గణేష్బాబు, విజయ్, మునేశ్వర్, కిరణ్, సందీప్, శ్రీనాథ్, గౌస్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ వర్కర్పై చర్యలు తీసుకోవాలి

కడప ఎడ్యుకేషన్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:

వర్కర్ నారాయణమ్మ ప్రొద్దుటూరులోని ప్రభుత్వ ఎస్సీ-2 బాలికల వసతి గృహంలో రెగ్యులర్ వర్కర్గా ఉంటూ డిప్యూటేషన్పై జమ్మలమడుగులోని ఎస్సీ బాలికల కళాశాల హాస్టల్కు వచ్చి ఇక్కడికి వచ్చిన తరువాత హాస్టల్లో విధులు నిర్వహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ హాస్టల్స్లోని విద్యార్థినిలను ఇబ్బందులకు గురి చేస్తూ బెదిరింపులకు దిగుతోంది. వెంటనే అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆర్ఎస్వైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కన్నెలూరు శంకర్ డిమాండ్ చేశారు. వార్డెన్, అధికారుల ఆదేశాలను లెక్క చేయకుండా హాస్టల్లో విధులకు హాజరు కాకుండా వేలకు వేలు జీతం తీసు కుంటూ ప్రజాధనాన్ని అక్రమంగా గండి కొడుతోందని వారు తెలిపారు. ఇప్ప టికైనా జిల్లా కలెక్టరు జోక్యం చేసుకొని ప్రజా ధన, విధుల దుర్వినియోగానికి పాల్పడుతున్న వర్కర్ నారాయణమ్మపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం డీఆర్వోకు వినతిపత్రం అందించారు. కార్య క్రమంలో ఆర్ఎస్వైఎఫ్ జిల్లా కార్యదర్శి ఓరుగంటి నాగేంద్రబాబు, జిల్లా నాయకులు రాజశేఖర్, చరణ్, ఆజాద్ పాల్గొన్నారు.

## అంగన్వాడీ సహాయకురాలి పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం..

కమలాపురం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:

అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించిన అంగనవాడీ సహాయకురాలు ఉద్యోగా లకు దరఖాస్తులను అభ్యర్థుల నుంచి ఆహ్వానిస్తున్నామని ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి వసంతబాయి తెలిపారు. అభ్యర్థులు 10వ తరగతి పాసై ఉండాలని 1.7.23వ తేదీ నాటికి 21 సంవత్సరాలు పూర్తయి 35 సంవత్సరాలలోపు ఉండాలన్నారు. పందిళ్లపల్లెలో 2 అంగన్వాడీ ఆయా పోస్టులు ఓసీకి, వి.ఎన్.పల్లె మండలం ఉరుటూరు అంగన్వాడీ ఆయా బీసీసీకి, వల్లూరు మండలం చిన్నపుత్త, ఓసీకి, కొప్పోలు మెయిన్ బీసీఏ, గోటూరు హెచ్డబ్ల్యూ ఎస్సీ, కోట్లూరు హెచ్డబ్ల్యూ ఓసీకి కేటాయించడం జరిగిందన్నారు. వివరాలకు సీడీపీవో, ఐసీడీఎస్ కమలాపురం కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

## కె.హరినాథ శర్మకు సంతాపం వ్యక్తం చేసిన రెడ్యం సోదరులు

కమలాపురం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:

కమలాపురం పట్టణానికి చెందిన తెదేపా రాష్ట్ర మాజీ కార్యదర్శి కాశీభట్ల సత్యసాయినాథ్శర్మ బావ, బ్రాహ్మణ పండితులు కె.హరినాథ్ శర్మ అనారోగ్యంతో మరణించారు. తెదేపా సీనియర్ నేత, ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ ఛైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, తెదేపా సీనియర్ నేత, కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ రెడ్యం చంద్రశేఖర్రెడ్డిలు కమలాపురంలోని వారి స్వగృహంలో శుక్రవారం సాయంత్రం హరినాథ్ శర్మ మృతదేహంపై పూలమాల వేసి, ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. కాశీభట్ల సత్య సాయినాథ్శర్మ వారి కుమారుడు కాశీభట్ల మణికంఠ శర్మ (పండు)తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి జరిగిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. వారికి ధైర్యం చెప్పి ఓదార్చారు. మంచికి, నీతికి, నిజాయితీకి మారుపేరైన హరినాథ్శర్మ మరణం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెదేపా జిల్లా మీడియా కోఆర్డినేటర్ జనార్ధన్రావు, భూమాయపల్లి మాజీ సర్పంచ్ కొంగాని రామాంజ నేయులు యాదవ్, తెదేపా నేతలు మల్లె ఓబయ్య యాదవ్, వెంకట రామయ్య, దాసరి బాల యాదవ్, గంతి శివశంకర్, తిప్పిరెడ్డిపల్లి చిన్న రామయ్య పాల్గొన్నారు.

## గిరిజనాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న సీఎం వైఎస్.జగన్

కడప కార్పొరేషన్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:

టీటీడీ చరిత్రలో మొదటి సారిగా గిరిజనులను సీఎం వై.ఎస్.జగన్ మోహన్రెడ్డి గుర్తించి టీటీడీ పాలకమండలి సభ్యుడుగా అనంతపురానికి చెందిన సంత్శ్రీ సేవలాల్ మహరాజ్ దేవాలయం కార్యదర్శి ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం మాజీ కార్యదర్శి బంజారా శ్రీచందే అశ్వర్థ నాయక్ను నియమించడం పట్ల గిరిజనులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం కడప వైసీపీ కార్యాలయంలో కడప జిల్లా ఎస్టీ సెల్ ఆద్వర్యంలో సీఎం జగన్మోహన్రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బుక్కే వేణుగోపాల్ నాయక్, వైద్య విభాగం జిల్లా అధ్యక్షులు డా.ఐ.శివానాయక్ మాట్లాడుతూ వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయడం, గిరిజనులకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా కూడా అవకాశం ఇచ్చారని కొనియాడారు. రూ.800 కోట్లతో గిరిజన యూనివర్సిటీ, అరకులో గిరిజన మెడికల్ కాలేజీ, రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక గిరిజన గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు, ప్రతి గిరిజన తాండా గుడారాలకు, ఎరుకుల యానాది, చెంచు కాలనీలలో మంచినీటి సదుపాయం రోడ్ల రవాణా సౌకర్యం కల్పించారన్నారు. నవరత్నాలతో పాటు గిరిజనులకు ఎన్నో ప్రత్యేక వనరులను ఏర్పాటు చేయడంలో ముఖ్యమంత్రికి రాష్ట్రంలో ఉన్న గిరిజనులందరూ రుణపడి ఉంటారన్నారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ నగర అధ్యక్షుడు క్కేద్రి వెంకట రమణ, జగన్ రాథోడ్, దండు బాబు, అర్జున్ నాయక్, రమేష్, గోపి నాయక్, పవన్ నాయక్, రాజేష్, బీడీ నాయక్, కేశవ పాల్గొన్నారు.

## వైవీయూ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్మెంబర్గా పఠాన మొబీనా బేగం నియామకం

వైవీయూ సెప్టెంబర్ 1, ప్రభాతవార్త



ప్రతిష్టాత్మక యోగివేమన యూనివర్సిటీకి ఈసీ మెంబర్గా అల్ హబీబా విద్యాసంస్థల డైరెక్టర్ పఠాన్ మొబీనా బేగంను నియమిస్తూ ప్రభుత్వం ఉత్త ర్యులు జారీ చేసింది. ఈ మేరకు ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి జె. శ్యామల రావు ఉత్తర్యులు జారీ చేశారు. పఠాన్ మొబీనా బేగం ఈ పదవిలో మూడు సంవత్సరాల పటు కొనసాగుతారని ప్రభుత్వం తన ఉత్త ర్యుల్లో పేర్కొంది. యోగి వేమన యూనివర్సిటీ చరిత్రలో ఒక ముస్లిం మహిళను యూనివర్సిటీ అత్యున్నత విధానపరమైన నిర్ణయలు తీసుకునే పాలకమండలిలో సభ్యురాలిగా నియమించడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. మొబీనా బేగం తన భర్త అయినా అక్బర్ఖాన్తో కలిసి వైస్ చాన్సర్ చింత సుధాకర్ కార్యాలయంలో యోగి వేమన యూనివర్సిటీ స్థాపక మొట్ట మొదటి వైస్ చాన్సర్ అర్జుల రామచంద్ర రెడ్డిని, వై స్ చాన్సర్ చింత సుధాకరని, రిజిస్ట్రార్ వెంకట సుబ్బయ్యని, వైవియు ప్రిన్సిపాల్ రఘునాథ రెడ్డిని, వైవియు కళాశాలల అభివృద్ధి మండలి డీన్ సుబ్బారాయుడుని ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా మొబీనా బేగంను విసితో పాటు మిగిలిన సిబ్బంది యూనివర్సిటీ అధ్యాపకులు పెద్దఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులైన ప్రొ పీ. చంద్రమతి శంకర్, డా. ఎం. మాదక్క, ఏ. వెంకటలక్ష్మి, డా. వై ప్రమోద, రిజిస్ట్రార్ వెంకట సుబ్బయ్య, ప్రిన్సిపాల్ రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## దేశప్రజలతో మమేకమై పని చేస్తున్న ఎల్ఐసి

వైవీయూ సెప్టెంబర్ 1, ప్రభాతవార్త



మార్కెట్ వాటాతో, 33 రకాల పాలసీలతో, గత ఆర్థిక సంవత్సరంలో 267.33 లక్షల పాలసీ క్లైములు చెల్లించి భారతీయుల జీవితాలతో ఎల్ఐసి మమేకమై పనిచేస్తోందని లిసంస్థ కడప డివిజన్ సీనియర్ డివిజనల్ మేనేజర్ కె.గిరిధర్ అన్నారు. బీమా వారోత్సవాల నేపథ్యంలో సంస్థ ప్రగతిని వివరిస్తూ ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. సెప్టెంబర్ 1 నాటికి 66 సంవత్సరాల తన ప్రస్థానాన్ని పూర్తి చేసుకుని, 67వ సంవత్సరంలో ఎల్ఐసి అడుగు పెట్టిందని, తన వ్యాపార కార్య కలా పాలని 14 దేశాలకు విస్తరింపజేసిందని అన్నారు. ప్రజల ముంగిట్లో సత్వర సేవలందించాలన్న జాతీయ కరణ లక్ష్యాలకు అనుగుణంగా 2048 బ్రాంచ్ ఆఫీసులు, 1564 శాటిలైట్ ఆఫీసులు, 44,900 ప్రీమియం పాయింట్లు ఏర్పాటు చేసి లక్ష మంది సిబ్బంది, 13 లక్షల మంది ఏజెంట్ల ద్వారా, ఆన్లైన్ సేవలు, తాజాగా ఆనంద, జీవన సాక్ష్య లాంటి డిజిటల్ ఇనిషియేటివ్స్, యాప్స్ ద్వారా ప్రపంచంలో ఏ జీవిత బీమా సంస్థ కూడా అందించని నాణ్యమైన సేవలు ఎల్ఐసి అందిస్తోందని అన్నారు. ఫలితంగానే సంస్థ గ్లోబల్ ఫార్చ్యూన్ 500 కంపెనీలలో స్థానం సంపాదించిందని, సంస్థ బ్రాండ్ కు, సేవలకు అనేక అంతర్జాతీయ అవార్డులు, రివార్డులు వచ్చాయని ఆయన తెలిపారు. ఎల్ఐసి ఆస్తులు 42 లక్షల కోట్లకు, లైఫ్ ఫండ్ 37 లక్షల కోట్లకు చేరుకుందని ఆయన తెలిపారు. ఎల్ఐసి అనే మహా వృక్ష ఛాయలో గ్రూప్ ఇన్సూరెన్స్, హౌసింగ్, పెన్షన్, మ్యూచువల్ ఫండ్, అసెట్ మేనేజ్మెంట్, కార్డ్స్ సర్వీసెస్ ఇలా వివిధ రకాల సేవలు అందించే సంస్థలు పని చేస్తున్నాయని అన్నారు. గోల్డెన్ జూబ్లీ ఫండ్ ద్వారా విద్య, ఆరోగ్య, ఇతర అంశాల్లో సంస్థ సామాజిక సేవ చేస్తోందని అన్నారు. రాబోయే కాలంలో కూడా పాలసీదారుల నమ్మకాన్ని నిలుపుకునే దిశగా సిబ్బంది కృషి చేస్తారని, రాబోయే కాలంలో కూడా ఎల్ఐసి సంస్థ తన పోషిస్తుందని అన్నారు.

## నాదేశం-నాభూమికార్యక్రమంలో మట్టి సేకరణ

మైదుకూరు సెప్టెంబర్ 1, ప్రభాతవార్త



భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు పూర్తయి 77వ సంవత్సరం అడుగుపెట్టిన సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన నాదేశం - నా భూమి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బీజేపీ అధ్యక్షురాలు పురంధరేశ్వరి పిలుపు మేరకు మైదుకూరు వినాయకనగర్లో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ప్రతి గడపకు - ప్రతి ఇంటికెళ్లి మట్టి సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ మట్టి సేకరణను ఢిల్లీలో జరిగే అమృతవనం కోసం పంపించడం జరుగుతుందని అన్నారు. ఈ దేశం ఒకటే ఈ ప్రజలంతా ఒకటే అనే నినాదంతో సెప్టెంబర్ 1వ తేది నుండి 10వ తేదీ వరకు కడప జిల్లాలోని 51మండలాల్లో ప్రవేశపెట్టి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్నాటి ఎల్లారెడ్డి, రిటైర్డ్ గవర్నమెంట్ టీచర్ సుబ్బన్న, బీజేపీ మండల అధ్యక్షులు రమణ బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీని కలిసిన ఎంపిపి

వీరబల్లి సెప్టెంబర్ 1, ప్రభాతవార్త



రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డిని ఎంపిపి రాజేంద్రనాథ్ రెడ్డి శుక్రవారం తిరుపతిలోని ఎంపీ స్వగృహంలో కలిశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు ముఖ్యంగా త్రాగునీరు, సిమెంట్ రోడ్ల సమస్యలు అధికంగా ఉన్నాయని తెలిపారన్నారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఎంపీ త్వరలోనే అన్ని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## మానవ హక్కుల జిల్లా కార్యాలయం ప్రారంభం

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:



ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం నూతన కార్యాలయాన్ని జిల్లా కేంద్రమైన కృష్ణ హాల్ సమీపంలోని షాహీ దర్బార్ పక్కన మిద్దెపైన జిల్లా కార్యాలయాన్ని ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం రాష్ట్ర కార్మిక విభాగ ఛైర్మన్ ఓబులేసు, రాష్ట్ర ఈసీ సభ్యుడు రవికుమార్, రాయలసీమ రీజనల్ వైస్ ఛైర్మన్ సురేష్బాబు, రాయలసీమ రీజనల్ మీడియా ఛైర్మన్ రాఘవ, జిల్లా ఛైర్మన్ రామకృష్ణ, మైనార్టీ ఛైర్మన్ జాకీర్ హుసేన్, మహిళా ఛైర్పర్సన్ ఆర్.శిల్పారెడ్డి, మైనార్టీ వైస్ ఛైర్మన్ గౌస్లు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఎక్కడైతే మానవ హక్కులకు భంగం కలిగినప్పుడు సంస్థ ద్వారా పోరాటం చేయడమే లక్ష్యంగా పని చేసి గ్రా సంస్థను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు.

## అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తు స్వీకరణ

బద్వేలు సెప్టెంబర్ 1, ప్రభాతవార్త

నియోజకవర్గంలోని పలు మండలాల్లో అంగన్వాడి పోస్టులకు దరఖాస్తు చేసుకునేందుకు ఐసిడిఎస్ అధికారులు గురువారం నోటిఫికేషన్ విడుదల చేశారు. బద్వేలు గోపవరం అట్లూరు బి కోడూరు మండలాల్లో ఖాళీగా ఉన్న అంగన్వాడి కార్యకర్తలు సహాయ కార్యకర్తలు కు దరఖాస్తు సేకరణకు అధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు. బద్వేల్ మున్సిపాలిటీలో నీ అమరావతి వీధిలో అంగన్వాడి కార్యకర్తకు ఈడబ్ల్యూసి వారు దరఖాస్తు చేసుకోవచ్చని అలాగే మున్సిపాలిటీలోని గాంధీ నగర్ లో ఆయా పోస్ట్ కు బీసీ.బి కి. బద్వేలు మండలంలోని పుట్టాయి పల్లె కేంద్రంలో ఆయా పోస్ట్ కు బీసీఏ గా. మండలం ప్రభల వీడు లో ఆయా పోస్టుకు బీసీ ఈ గా సిద్దు గారి పల్లి లో ఆయా పోస్ట్ కు ఓసిగా గోపర మండలంలో ఎస్ రామాపురంలో ఎస్టీకి లక్కు వారి పల్లెలో బీసీసీకి అట్లూరు మండలంలో అట్లూరు కేంద్రంలో బిసిబి ఆయా పోస్టుకు దరఖాస్తు స్వీకరించరున్నారు. ఈనెల 8వ తేదీ లోపల దరఖాస్తులు ఐసిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో అందజేయాలని అధికారి కోరారు. 2023 జూలై నాటికి అనేక 21 సంవత్సరాలు నుండి ఉండాలని రేషన్ కార్డు ఓటర్ కార్డు తీసుకొని కార్యాలయానికి రావాలని అధికారులు కోరారు.

## మండిపల్లికి త్వరగా బెయిల్ రావాలని పూజలు

చిన్నమండెం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త



టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, రాయచోటి టిడిపి యువనాయకులు రామ్ప్రసాద్ రెడ్డి, ఇతర నాయకులపై వైసీపీ ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసులకు హైకోర్టులో త్వరగా బెయిలు మంజూరు కావాలని కోరుతూ హిందూ, ముస్లిం మైనారిటీల ఆధ్వర్యంలో చిన్నమండెం మండలం, వండాడి గ్రామం, తూర్పులిలో గల మసీద్ నందు జండామాను దగ్గర ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, సదింపులు చదివించారు. ఈ కార్యక్రమంలో హజరత్ అల్లా బకాష్ ,మహేష్, గఫూర్, సయ్యద్, అలీ, మౌలానా, అబ్దుల్, రెడ్డి భాష, అమిత్, శంకర్ రెడ్డి, సహదేవ రెడ్డి, తిరుపాల్రెడ్డి ,వండాడి బాబు రెడ్డి, శంకర ,అరిపు ,మహమ్మద్ అలీ, రియాజ్, డార్లింగ్ భాష పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికలలో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు : పుట్టా

చాపాడు సెప్టెంబర్ 1, ప్రభాతవార్త



రానున్న ఎన్నికలలో వైకాపా ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని మైదుకూరు టిడిపి ఇన్చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండ లంలోని సిద్ధారెడ్డి పల్లె, ద్వారక నగరం, నగరం గ్రామాల యందు ఇంటింటికి తిరిగి తెలుగుదేశం మినీ మేనిఫెస్టో లోని అంశాలను వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అరాచకాలు, దౌర్జన్యాలను రానున్న ఎన్నికలలో ప్రజలు చరమగీతం పాడబోతున్నారన్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన ఘనత ముఖ్యమంత్రి దేనని అన్నారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు అన్నవరం సుధాకర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి మేకల బాబు, మిల్లు శీను, వై వెంకట సుబ్బారెడ్డి, మొగిలి రామాంజనేయులు, అశోక్ రెడ్డి, హరిబాబు పలు గ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు అండగా భారత మానవ హక్కుల సంఘం

పోరుమామిళ్ల సెప్టెంబర్ 1, ప్రభాతవార్త



అఖిల భారత మానవ హక్కుల సంఘం ప్రజలకు అన్ని విధాలుగా అండగా వుంటుంది అని హ్యూమన్ రైట్స్ చీఫ్ జి.గంగన్న అన్నారు మా ఆఫీస్ నందు శుక్రవారం ప్రెస్ నోట్ ఫణిరావు ఇచ్చాడని అందులో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఏ ఇబ్బందులు వచ్చిన మా దృష్టికి తీసుకువస్తే వెంటనే స్పందించి పరిష్కారం కొరకు పై అధికారుల దృష్టికి తీసుకుపోయి పత్రిక ముఖంగా మీడియా ముఖంగా ప్రజలకు తెలియజేయడం వారి సమస్య పరిష్కరిస్తాం అన్నారు. పుట్టగొడు గుల్లా వెలుస్తున్న మానవ హక్కుల సంఘాల గురించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మానవ హక్కుల సంఘాల పేరుతో అధికారులను బెదిరించడం డబ్బులు వసూలు చేయడం వాటి గురించి అధికారులు గమనించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం ప్రజల సమస్యలను నేషనల్ చైర్మన్ డాక్టర్ దువా వద్దకు సమస్యలపైన వచ్చిన ప్రతి ఫిర్యాదును వారి దృష్టికి తీసుకుపోయి పూర్తిగా న్యాయం చేయుటకు సంబంధించిన అధికారులు దృష్టికి తీసుకపోయి ప్రతి సమస్యను పరిష్కరించడమే ధ్యేయంగా అఖిల భారత మానవ హక్కుల సంఘం ప్రయత్నిస్తుందని సభ్యులందరం తెలియ జేయడం జరుగుతుంది అన్నారు ఈ సమావేశంలో సెక్రటరీ ముత్యాల ప్రసాదరావు. పబ్లి సిటీ ఆఫీసర్ ఫణి రావు. జి శ్రీనివాసులు పాల్గొన్నారు

## సిపియస్ రద్దు హామీ నిలబెట్టుకోవాలి



పోరుమామిళ్ల సెప్టెంబర్ 1, ప్రభాతవార్త

లక్షలాది మంది ఉద్యో గుల కుటుంబాల సామాజిక భద్రతకు గొడ్డలి పెట్టులా మారిన సిపిఎస్ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానంను అమలు చేస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని, అలా కాని పక్షంలో ఉద్యోగ ఉపాధ్యాయు లు భారీ ఉద్యమానికి సిద్ధం కావాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు పి.రమణా రెడ్డి, రాష్ట్రకమిటీ కన్వీనర్ వాకా చంద్రశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం సాయం త్రం రీజనల్ సిపియస్ కన్వీనర్ యు.సుబ్రమణ్యం అధ్యక్షతన పోరు మామిళ్లలోని ఎస్టీయు భవన్ నందు "సిపియస్పై నిరసన-భవిష్యత్ కార్యా చరణ" కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వారంలో సిపియస్ను రద్దు చేసి, ఓపియస్ను అమలు చేస్తామని చెప్పి,ఇపుడు మాట తప్పి,మడమ తిప్పి ప్రత్యామ్నాయంగా జిపియస్ ను అమలు చేస్తామని చెప్పడం ఉద్యోగులను నిలువునా మోసం చేయడమేనన్నారు. తమకు పాత పెన్షన్ విధానం మాత్రమే ఆమోద యోగ్యమని స్పష్టం చేశామన్నారు రాష్ట్రంలో సిపిఎస్ విధానం అమలు ప్రారంభమైన సెప్టెంబర్ ఒకటవ తేదీని చీకటి రోజుగా వారు అభివర్ణించా మన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధ రించి తన విశ్వసనీయతను నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. క్షేత్రస్థాయిలో ఎవరికీ ఆమోదయోగ్యం కాకున్నప్పటికీ జిపిఎస్ విధానాన్ని బలవంతంగా రుద్దడానికి ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. త్వరలోనే భారీ ఉద్యమం చేపట్ట బోతున్నామని, అందుకు ఉద్యోగ ఉపాధ్యాయులు సిద్ధంగా ఉండాలన్నారు. త్వరలోనే ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయ కులు విజయ భాస్కర్, రాజగోపాల్ రెడ్డి, నారాయణ రెడ్డి, సుబ్బారెడ్డి, క్రిష్ణారెడ్డి మండల ప్రధానబాధ్యులు జయరామిరెడ్డి, సిద్దారెడ్డి, శ్రీనివాసులు, రఘురామిరెడ్డి బాలఓబయ్య, వెంకటరామయ్య, పుల్లారెడ్డి, బాలచెన్నయ్య, అబ్దుల్ ఉసేన్, తిరుపతిరెడ్డి, మునెయ్య పాల్గొన్నారు.

## స్నేహితుని కూతురు పెళ్లికి వచ్చిన కువైట్ సేఠ్

అట్లూరు ప్రభాతవార్త



గత 30 సంవత్సరాలు క్రితం కువైట్కి వెళ్ళిన దున్నుతుల రాజ గోపాల్ రెడ్డి. దున్నుతుల బాల కృష్ణారెడ్డికి వ్యాపారంలో భాగస్వామైన కోవేట్ సెట్ స్నేహం ఏర్పడడంతో రాజగోపాల్ రెడ్డి కుమార్తె పెళ్లికి రావడం జరిగింది. కడపలో గురువారం జరిగిన పెళ్లి వేడుకల్లో కువైట్ సేట్ తో పాటు. ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి. ఎమ్మెల్యే డాక్టర్ సుధ. జిల్లాలోని రాజకీయ ప్రముఖులు. స్నేహితులు.బంధువులు. పాల్గొన్నారు. శుక్రవారం రాజగోపాల్ రెడ్డి స్వగ్రామం కొండూరు కోటపాడు గ్రామనలో జరిగే మళ్లీ పెళ్లి విందుకు కువైట్ షేట్ రావడంతో చుట్టుపక్క గ్రామాల ప్రజలు. రాజగోపాల్ రెడ్డి. బాలకృష్ణారెడ్డి. కుటుంబ సభ్యులు కువైట్ షేట్ను గ్రామ పొలిమేల నుండి. తప్పెట్లు బ్యాండ్ మేళం బాణసంచా కాలుస్తూ పూల వర్షం కురిపిస్తూ ఊరేగింపుగా గ్రామానికి ఆహ్వానించడం జరిగింది

## కొత్త పింఛన్లు పంపిణీ

బద్వేలు సెప్టెంబర్ 1, ప్రభాతవార్త



మున్సిపాలిటీ 6వ వార్డు నందు కొత్తగా మంజూరైన వితంతు,వృద్ధాప, వికలాంగ పెన్షన్లను పంపిణీ చేస్తున్న వార్డు ఇన్చార్జి గిద్దలూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి పరిశీలకులు బంగారు శీనయ్య ఈ సందర్భంగా శీనయ్య మాట్లాడుతూ 52 నెలలుగా జగనన్న పరిపాలనలో ఈ రాష్ట్రము సుభిక్షంగా ఉన్నదని పేదలకు మేలు జరగాలి అంటే రాబోయే రోజుల్లో కూడా మనం జగనన్నను గుర్తుపెట్టుకుని జగనన్న అడుగు జాడల్లో నడవాలని కోరారు

## శ్రీ భద్రకాళి సమేత వీరభద్రాలయంలో రాహుకాల పూజలు

రాయచోటి టౌన్ సెప్టెంబర్ 1

ప్రభాతవార్త



పట్టణంలోని భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో శుక్రవారం రాహుకాల పూజలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ శ్రీమతి పోలంరెడ్డి విజయమ్మ ఆలయ ఈవో డివి రమణారెడ్డి ల ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు శంకరయ్య స్వామి, శ్రీభద్రకాళి అమ్మవారి ని వివిధ రకాల పుష్పాలు, పట్టు వస్త్రాలతో సర్వాంగ సుందరంగా అలం కరించి, ప్రత్యేక అభిషేకాలు,పూజలు నిర్వహించారు.అనంతరం రాయ చోటి పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన మహిళ భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి వచ్చి భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో రాహుకాల పూజలను చేపట్టారు. ఈ సందర్భంగా రావుకాల పూజల విశిష్టత గురించి అర్చకులు భక్తులకు తెలియజేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## పోషకాహారం తల్లీబిడ్డలకు శ్రీరామరక్ష

లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 1, ప్రభాతవార్త



తల్లీబిడ్డల ఆరోగ్యానికి పోషకాహారం శ్రీరామరక్షగా కాపాడుతుంది వైద్య సిబ్బంది ఎం పి హెచ్ ఓ మణి, అంగన్వాడి కార్యకర్త అయిషాలు అన్నారు. వీరు శుక్రవారం చింతకుంట వాండ్లపల్లి అంగన్వాడి కేంద్రంలో జాతీయ పోషక వారోత్సవాలలో భాగంగా తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషకాహార లోపంతో ఏటా తల్లీబిడ్డల మరణాలు సంభవిస్తున్నాయన్నారు. దీనిని అధిగమించడం తో పాటు పోషకాహారంపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకు ఐడీసీఎస్, వైద్యారోగ్య శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏటా సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు జాతీయ పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని పోషక విలువలు గల సమతుల ఆహారాన్ని అందించాలన్నారు గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు పోషకాహార అవశ్యకతను వివరిం చారు తక్కువ ఖర్చుతో అధిక పోషకాలు గల ఆహార పదార్థాలను ఎలా తయారు చేసుకోవాలో తెలిపారు. వైద్య సిబ్బంది ఐసీడీఎస్ అధికారులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించరు ఈ కార్యక్రమంలో అంగన్వాడి విద్యార్థులు తల్లిదండ్రులు వైద్య సిబ్బంది సహాయకురాలు స్వప్న పాల్గొన్నారు.

## ఆక్రమణ స్థలంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు

గాలివీడు సెప్టెంబర్ 1, ప్రభాతవార్త



ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలంలో శుక్రవారం హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసినట్లు తాహసీల్దార్ దైవాదీనం తెలిపారు. మండలంలోని గాలివీడు గ్రామ పరిధిలోని బుట్టిగారిపల్లె వద్ద సర్వే నంబర్ 1465-ఎలో గల ప్రభుత్వ గయ్యాలు భూమిని కొందరు ఆక్రమించే ప్రయత్నంలో భాగంగా జేసీబీ యంత్రాలతో చదును చేశారు.ఇదే క్రమంలో కొందరు స్థానికులు ఫిర్యాదు చేయడంతో పాటు వార్తాపత్రికల్లో వరుస కథనాలు రావడంతో కదిలిన రెవెన్యూ అధికారులు నివారణ చర్యలు చేపట్టారు.అందులో భాగంగా నల్ల గుట్టలో ఆక్రమణలకు పాల్పడకుండా హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసినట్లు అధికారులు స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో ఆర్.ఐ బాలాజీ,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు బాబు షూరిటీతో భవిష్యత్తుకు గ్యారంటీ

### మండల టిడిపి అధ్యక్షులు భానుగోపాల్రాజు

వీరబల్లి సెప్టెంబర్ 1, ప్రభాతవార్త



అన్ని వర్గాల ప్రజలకు బాబు షూరిటీతో భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని మండల టిడిపి అధ్యక్షులు ఎం.బానుగోపాల్ రాజు పేర్కొన్నారు. మండలంలో శుక్రవారం తాటిగుంటపల్లి గ్రామపంచాయతీలో 226 బూత్ పరిధిలో సానిపాయి గ్రామపంచాయతీలోని 230 బూత్పరిధిలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఆ బూత్ల పరిధిలో ఇంటిం టికి వెళ్లి ఆ కుటుంబం యజమాని పేరును, సంబంధిత సమాచారాన్ని టెలిగ్రామ్ బోర్డులో నమోదు చేయడం జరిగింది. గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొని తమ వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా తెలుగుదేశం ప్రభుత్వం రాగానే ఏ కుటుంబానికి ఏ పథకాలు వర్తిస్తాయో ముందుగానే నమోదు చేసి ఆ కుటుం బానికి వివరాలను తెలియజేయడం జరుగుతుందన్నారు. ఆ వివరాలను ఆ కుటుంబ యజమా నులు తమ ఫోన్ ద్వారా తెలుసుకోవచ్చున న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, బూత్ కన్వీనర్ నేతి వెంకటరమణ, గ్రామ కమిటీ అధ్యక్షులు భాస్కరాజు, తెలుగు యువత జిల్లా కార్యదర్శి నేతి రమేష్ బాబు, బూత్ కన్వీ నర్ మహేష్ ,బిసి నాయకులు ఆంజనేయులు ,సుధాకర్, రామకృష్ణంరాజు, మన్నూరు మస్తాన్, దాదా పీర్, వలి బాబు, నాగేశ్వర, వెంకటరమణ, వీరాంజనేయులు, వెంకటేష్, ఆదిలక్ష్మి, రామయ్య, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

## బాలుడి అప్పగింత

చిన్నమండెం సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ఒంటరిగా తిరుగుతున్న 10 సంవత్సరాల బాలుడిని గ్రామస్తులు ఉదయం 6 గంటల ప్రాంతంలో పట్టుకొచ్చి స్థానిక పోలీస్స్టేషన్లో అప్పగిం చారు. అనంతరం పోలీసులు అతని వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేయగా అతనికి తెలుగు సరిగ్గా రాక ఎక్కడ నుంచి వచ్చాడు సరిగ్గా చెప్పలేక పోవడంతో పోలీస్ కానిస్టేబుల్ వేణుగోపాల్ అతని వివరాలు కనుక్కునే నిమిత్తం పంపగా ఒక పెద్ద మనిషి సహాయంతో అనేక మసీదులు తిరిగి మదర్సాలు తిరిగి తప్పిపోయిన పిల్లవాడు ఇతనేనని గుర్తించి పిల్లవాడిని మదర్సకు జిల్లా శిశు హక్కుల సంరక్షణ అధికారికి తెలిపి అప్ప గించారు. అనంతరం అతని వివరాలు చూడగా పేరు సల్మాన్ అని తండ్రి ఊరు జిందాపూర్ బీహార్ రాష్ట్రమని తెలిసినది. అతని తండ్రి ఇతనిని మదర్స నందు చేర్పించడంతో, పిల్లవాడికి ఇష్టం లేక మదర్స నుండి పారిపోయి వచ్చి నట్లుగా తెలిసినది. ఈ విషయాన్ని పిల్లవాడు తల్లిదండ్రులు కూడా తెలియ జేయ డం జరిగింది. ఈ విషయంలో చురుగ్గా విహరించిన కానిస్టేబుల్ వేణు వేణును గ్రామ పెద్దమనిషి ముజాహిద్దీన్ను అధికారులు అభినందించడం జరిగినది.

## రాఖీ శుభాకాంక్షలు తెలిపిన విజయమ్మ

బద్వేల్ సెప్టెంబర్ 1, ప్రభాతవార్త



పౌర్ణమి సందర్భంగా తెలుగు దేశం నియోజకవర్గ బాధ్యులు ఓబులాపురం రాజశేఖర్కు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విజయమ్మ మాట్లాడుతూ రాఖి పండగ అనేది అన్న చెల్లెల మధ్య ఉన్న అనుబంధమని ఈ అనుబంధానికి హద్దులు ఉండవని మనసులో అన్నా చెల్లె అనుబంధం ఉంటే రాఖీ పండుగ జరుపుకోవచ్చు అన్నారు.

## ఈ నెల 5న కొత్త పింఛన్లు, ట్రైసైకిళ్లు పంపిణీ

కలికిరి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:

ఈనెల 5వ తేదీన తెలుగు యూపీ స్కూలు ఆవరణలో పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిచే ఇటీవల కొత్తగా మంజూరైన పింఛన్లు, అదే విధంగా ట్రై సైకిళ్లు వాలంటీర్లకు ప్రశంసా పత్రాలు, అవార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపీడీవో గంగయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో కోరారు.

## వాలంటీరు పోస్టు ఇచ్చి ఆదుకోవాలని వినతి

కలికిరి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని గిరిజన కాలనీకి చెందిన ఓ.మహేశ్వరి అనే అమ్మాయి తనకు వాలంటరీ పోస్టు ఇచ్చి తనను ఆదుకోవాలని శుక్రవారం ఎంపీడీవో గంగయ్యకు వినతిపత్రం అందజేశారు. తాను గతంలో కలికిరి-2 33 క్లస్టర్‌లో వాలంటీర్‌గా విధులు నిర్వహించానని, తన కుటుంబంలో కొన్ని అనివార్య కారణాల వల్ల వాలంటీర్ పోస్టుకు రాజీనామా చేశానన్నారు. దీంతో ప్రస్తుతం కుటుంబ పోషణ తనకు కష్టతరంగా మారిందని తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని వారి పోషణ సైతం ఇబ్బందిగా మారిందని వాలంటీరు ఎంపీడీవో ముందు ఆవేదన వ్యక్తం చేశారు. వాలంటీర్‌తో పాటు గిరిజన కాలనీ మహిళలు కూడా ఎంపీడీవో కార్యాలయానికి వచ్చి ఎంపీడీవోకు వేడుకున్నారు.

## సర్పంచ్ ప్రభాకర్ కుటుంబాన్ని పరామర్శించిన టిడిపి నాయకులు

మదనపల్లె, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :



సర్పంచ్ ప్రభాకర్, కోళ్ళ బైలు పంచాయితీ టిడిపి కార్యకర్త జీవి.నాయుడు కుటుంబాలను టిడిపి జాతీయ అధికార ప్రతినిధి మల్లాద్రి, మాజీ మంత్రి పరసారత్నంలు పరామర్శించారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ ప్రభాకర్, జీవి.నాయుడులపై వైఎస్ఆర్‌సిపి తప్పుడు కేసులు పెట్టారన్నారు. మీఅదరికి తెలుగుదేవం పార్టీ ఎప్పటికప్పుడు అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అక్బరి, నాగూర్‌వల్లి, గిరీష్, శ్యామలమ్మ, రాజన్న, రవి, బాలు పాల్గొన్నారు.

## జనసేనచే చైతన్య అనాథశ్రమంలో బట్టలు పంపిణీ



మదనపల్లె, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :

జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ జన్మదినానికి శుక్రవారం పట్టణంలోని ఆపార్టీ రాయలసీమ కోకన్వీనర్ గంగారపు రాందాస్‌చౌదరి ఆధ్వర్యంలో చైతన్య అనాథ శరణాలయంలోని పిల్లలకు బట్టలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రార్థించే పెదవులు కన్నా సాయంచేసే చేతుల మిన్న జనసేన పార్టీ నినాదంతో అవిర్భవించిందని తెలిపారు. అదే విధంగా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఎస్టేట్‌లోని వికలాంగుల కాలనీలో ఉచిత కంటివైద్యశిబిరాన్ని నిర్వహించారు. పేదలకు ఉచిత ఆపరేషన్‌కు ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జంగాల శివరామ్, గ్రానైట్‌బాబు, ఆడపా సురేంద్ర, జగదీష్, లక్ష్మినారాయణ, అర్జున, మోహన్‌కుమార్, రెడ్డమ్మ, గౌతం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలు పరిష్కరించాలి : సిపిఎం



మదనపల్లె, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :

ప్రతినిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. శుక్రవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికధరలు, నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలని, తాగునీరు సక్రమంగా అందించాలని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తాము ఇచ్చిన వాగ్దానాలను మరిచి ప్రజలపై భారాలు మోపుతున్నాయన్నారు. శివారు ప్రాంతాల్లో మురుకికాలువులు శుభ్రం చేయాలని మంచినీరను అందిండం లేదని, రోడ్లు పరిస్థితి మరీ అధ్వాన్నంగాన ఉన్నాయని తెలిపారు. చేనేత కార్మికులు, చేతివృత్తుల వారి జీవితాలు బజారున పడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, జయరామ్, రఘునాథ్, శివ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## బెయిల్‌పత్రాలతో రూరల్ స్టేషన్‌కు టిడిపి నాయకులు



మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :

గతనెలలో టిడిపి అధినేత చంద్రబాబు అంగళ్లు పర్యటన సందర్భంగా జరిగిన అల్లర్ల కేసులో హైకోర్టు ద్వారా ముందస్తు బెయిల్ పొందిన టిడిపి నాయకులు నల్లారికిషోర్‌కుమార్‌రెడ్డి, పులవర్తినానిలు రూరల్ స్టేషన్‌లో జామీను పత్రాలను అందజేశారు. అల్లర్లుకు సంబంధించి రూరల్ పోలీసులు 20 మందిపై హత్యాయత్నం కేసు నమోదు చేశారు. దీంతో నాయకులు ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించగా పరిశీలించిన న్యాయస్థానం టిడిపి ఆధినేత చంద్రబాబు, మాజి మంత్రి దేవినేని ఉమా, జాతీయ ప్రధానకార్యదర్శి నల్లారికిషోర్‌కుమార్‌రెడ్డి, చంద్రగిరి ఇన్‌చార్జ్ పులివర్తి నానిలకు కండీషన్ బెయిల్ మంజూరు చేయటం జరిగింది. బెయిల్‌కు సంబంధించి రూరల్ సర్కిల్ పోలీస్‌స్టేషన్‌లో జామీనాపత్రాలు సమర్పించనుండటంతో శుక్రవారం కిషోర్‌కుమార్‌రెడ్డి, పులివర్తి నానిలు రూరల్ సిఐ శివాంజనేయులు సమక్షంలో జామీను పత్రాలను సమర్పించారు. ఇకపై వీరు వారానికి ఒకసారి స్టేషన్‌కు వచ్చి సంతాకాలు చేయాల్సి వుంది. కిషోర్‌కుమార్‌రెడ్డి, నానిలు రూరల్ సర్కిల్‌కార్యాలయం వద్ద వున్నట్లు తెలుసుకున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున్న చేరుకున్నారు.

## కుక్కరాజుపల్లె పల్లెబాటలో నాయకుల సందడి



తంబళ్లపల్లె, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలం కుక్కరాజుపల్లి, రెడ్డికోట పంచాయతీలలో శుక్రవారం జరిగిన పల్లెబాట కార్యక్రమం ప్రజా ప్రతినిధుల సందడితో జరిగింది. ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, సర్పంచులు రామరాజు, నారాయణల ఆధ్వర్యంలో రెండు పంచాయతీలలోని మారుమూల గ్రామాల్లో సైతం గడప గడపకు ప్రజా ప్రతినిధులు తిరిగి సమస్యలపై అధ్యయనం చేశారు. రెండు పంచాయతీలలో ప్రజలు ప్రజా ప్రతినిధులు, అధికారులకు సాదర స్వాగతం పలికారు. ప్రతి సంక్షేమ, అభివృద్ధి పథకాలకు కావాల్సిన సర్టిఫికెట్లు మంజూరు పత్రాలు, ఇతరత్రా పనులకు సచివాలయ అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారంతో జరిగిపోతున్నట్లు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సారథ్యంలో ఎనలేని అభివృద్ధి సాధించినట్లు ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి కొనియాడారు. పల్లెబాట కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షుడు రేపన చౌడేశ్వర, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుదాకర్‌రెడ్డి, రామస్వామి, సింగల్ విండో ఛైర్మన్ భార్గవరెడ్డి, పద్మశాలీ సంఘం రాష్ట్ర డైరెక్టర్ సురేంద్రనాథ్, గంగిరెడ్డిపల్లి మహేశ్వర్‌రెడ్డి, ఎంపీడీవో సురేంద్రనాథ్, ఏపీఎం గంగాధర్, ఏపీవో అంజనప్ప, కార్యదర్శి సుమతి, వీఆర్వో శ్రీనివాసులు, సీసీ బద్రి, సంఘమిత్ర సోమశేఖర్, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :



అనుమానస్పదస్థితిలో ఓబుల్‌రెడ్డి (53) మృతి చెందిన సంఘటన శుక్రవారం మదనపల్లెలో చోటుచేసుకుంది. 6నెలల క్రితం కుమారుడు, 20 రోజుల క్రితం భార్య ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకోగా, ప్రస్థుతం ఓబుల్‌రెడ్డి అనుమానస్పద స్థితిలో మృతిచెందటం పలు అనుమానాలకు తావిస్తోంది. బాధితుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. మదనపల్లెరూరల్ మండలం కోళ్లబైలు పంచాయితీ బయ్యారెడ్డి కాలనీలో నివాసం వున్న ఓబుల్‌రెడ్డి కూలీపనులు చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి భార్య రమణమ్మ, కుమారుడు కిరణ్‌కుమార్, కుమార్తె మనీషాలు వుండగా, వీరిలో కిరణ్‌కుమార్ 6నెలల క్రితం, భార్య రమణమ్మ 20 రోజుల క్రితం ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. అప్పటి నుంచి ఒంటిరిగా వున్న ఓబుల్‌రెడ్డి మద్యంకు బానిసయ్యాడు. కుమార్తె మనీషా అతని అలానపాలనా చూసుకుంటోంది. ఈక్రమంలో రెండురోజులుగా ఓబుల్‌రెడ్డి కనిపించకుండా పోయాడు. ఎక్కడ కనపడకపోవటంతో కుమార్తె మనీషా తాలుకా పోలీసులకు ఫిర్యాదు చేసింది. అమె ఫిర్యాదు మేరకు పోలీసులు గాలిస్తుండగా, బయ్యారెడ్డి కాలనీ సమీపంలో మృతదేహం వెలుగులోకి వచ్చింది. మృతుడు తల వెనుకభాగంలో బలమైన గాయం వుండటంతో ఎవరైన హత్య చేశారా...లేక మద్యం మత్తులో కిందపడి మృతి చెందాడా అనే కోణంలో తాలుకా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహంను శవపరీక్షల నిమిత్తం జిల్లా ప్రభుత్వాస్పత్రి మార్చురీకి తరలించి కేసు నమోదు చేశామని తాలుకా సిఐ సత్యనారాయణ తెలిపారు.

## అప్పులబాధ తాళలేక డ్రైవర్ ఆత్మహత్య

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :



అప్పులబాధ తాళలేక ఆటో డ్రైవర్ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారం జరిగింది. కుటుంబసభ్యుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. మదనపల్లె పట్టణశివారులోని బాబుకాలనీకి చెందిన హనుమంతు కుమారుడు బాలాజీ (28) ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. తండ్రి హనుమంతు అనారోగ్యంకు గురికావటంతో అతని వైద్యచికిత్సల కోసం, కుటుంబ అవసరాల కోసం పట్టణంలోని తెలిసిన వారి వద్ద రూ.3లక్షల వరకూ అప్పులు చేశాడు. అయితే ఆ అప్పులను సకాలంలో తీర్చలేకపోవటంతో అప్పుల్లో ఒత్తిళ్ల ఎక్కువైయ్యాయి. దీంతో మనస్థాపం చెందిన బాలాజీ ఇంట్లో ఎవరూలేని సమయంలో ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న తాలుకా పోలీసులు సంఘటనా స్థలంకు చేరుకుని పరిశీలించారు. మృతదేహంకు ఆస్పత్రి మార్చురికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తాలుకా సిఐ సత్యనారాయణ తెలిపారు. అల్లారుముద్దుగా పెంచుకున్న కుమారుడు ఆత్మహత్యకు పాల్పడటం జీర్ణించుకోలేని తల్లిదండ్రులు గుండెలు అవిసేలా రోదించారు.

## గంజాయి విక్రయాలపై ఉక్కుపాదం

ఏఎస్‌పి రాజ్‌కమల్



మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :

గంజాయి విక్రయాలు, తోట సాగులపై ఉక్కుపాదం మోపుతామని జిల్లా అడిషనల్ ఎస్పీ రాజ్‌కమల్ హెచ్చరించారు. శుక్రవారం మదనపల్లె మండలం పర్యటించారు. సిటిఎం సమీపంలోని చిలకవారిపల్లి వున్న గంజాయి తోట వుండటం గమనించి తోటను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎఎస్‌పి మాట్లాడుతూ డిజిపి ఆదేశాల మేరకు గంజాయి విక్రయాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. సిటిఎం రైల్వేస్టేషన్‌లో గంజాయి విక్రయిస్తున్నవారిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించామన్నారు. వారిచ్చిన సమాచారం మేరకు మదనపల్లెకు గంజాయి నర్సీపట్నంను వస్తున్నట్లు తెలిసిందన్నారు. అక్కడికి కూడా పోలీస్ బృందంను పంపటం జరిగిందన్నారు. అనంతరం సిటిఎం వద్ద గంజాయి తోట పెంచుతున్నట్లు సమాచారం రావటంతో ఎఎస్‌పి తోట వద్దకు ధ్వంసం చేయించారు. అలాగే బోడుమల్లిదిన్నెలో జూలైలో జరిగిన టమోటో రైతు హత్యకేసు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నామని, తర్వలోనే నిందితులను అరెస్ట్ చేస్తామని తెలిపారు. ఆయన వెంట డిఎస్పీ కేశప్ప, తాలుకా సిఐలు సత్యనారాయణ, మహబూబ్‌బాషా, సిబ్బంది వున్నారు.

## ఎంపి, ఎమ్మెల్యే చొరవతో రోడ్డునిర్మాణంకు భూమిపూజ



రామసముద్రం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :

మండలంలోని గ్రామ పంచాయితీ చెంబకూరు రోడ్డు మిల్ నుంచి దిన్నిమీద హరిజనవాడ, మదనపల్లె మెయిన్‌రోడ్డు వరకు సిసిరోడ్డు నిర్మాణానికి భూమిపూజ వైసిపి నాయకులు శుక్రవారం చేశారు. ఈ కార్యక్రమంలో జికే చంద్ర మాట్లాడుతూ మంత్రి, ఎంపి ఎమ్మెల్యేల చొరవతో 80శాతం రోడ్డువేయడం జరిగిందన్నారు. దశాబ్దాలు కాలంగా హరిజనవాడకు రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడేవారన్నారు. ఈ ప్రభుత్వంలో రోడ్డుకు భూమిపూజ చేసి రోడ్డు, తాగునీరు, వంటి సౌకర్యాల కల్పనకు కృషి చేయడంతో ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసిన రాష్ట్ర ప్రభుత్వం

### అన్నమయ్యజిల్లాను కరువుప్రాంతంగా ప్రకటించాలి

### రాజంపేట బిజెపి ఇన్‌చార్జ్ సాయిలోకేష్



కురబలకోట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :

వ్యవసాయ రంగాన్ని, రైతు సంక్షేమాన్ని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదని రాజంపేట పార్లమెంటరీ బిజెపి ఇన్‌చార్జ్ సాయిలోకేష్ ఆరోపించారు. శుక్రవారం మండలంలోని అంగళ్ళులో స్థానిక విలేకర్లతో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పగటిపూటే నిరవధికంగా 7గంటలు రాత్రుల్లో 2గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తామని హామీ మేరకు ఇవ్వలేదన్నారు. లోటు రిలీఫ్ పేరుతో వేళాపాళా లేని విద్యుత్ కోతలతో రైతులు వ్యవసాయానికి బోర్లు, బావుల కింద పంటలకు నీరు పారగట్టలేక పోతున్నారని దుయ్యబట్టారు. లోటు రిలీఫ్ పేరుతో రెండు గంటల పాటు కోత విధిస్తున్నారని తెలిపారు. రైతులు అధికారులను నిలదీస్తే మెయిన్‌గ్రిడ్‌లో నుంచి సరఫరా కావడం లేదని కుంటుసాకులు చెబుతున్నారని తెలిపారు. అన్నమయ్యజిల్లాలో ఉద్యానవన పంటలు వేరుశెనగ, కూరగాయలు పంటలు అధికంగా సాగు చేస్తారని వర్షాభావం వల్ల, విద్యుత్‌కోతల వల్ల పంటలు దెబ్బతింటున్నాయని దీంతో రైతాంగం ఆర్థికంగా నష్టపోతందన్నారు. టమోటా వైరస్ వల్ల పంట దిగుబడి తగ్గి ధరలు ఘననీయంగా పెరిగాయని ప్రస్తుతం టమోటా ధరలు పడిపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని గిట్టుబాటు ధర కల్పించాలని టమోటా ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా వివిధ సంక్షేమ పథకాలకు కోట్లాది రుపాయలు నిదులు విడుదల చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం వాటా భరించలేక నిధులు మురిగిపోతున్నాయని తెలిపారు. పట్టుపంట పూర్తిగా నిర్వర్యం అయ్యిందని తెలిపారు.సమావేశంలో అసెంబ్లీ కార్యదర్శి మంగరాజు, ఆటోరాజా, రజాక్, స్వప్న పాల్గొన్నారు.

## ఎన్‌సిసిలో 34మంది విద్యార్థుల ప్రతిభ



కురబలకోట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :

మిట్స్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఎన్‌సిసిలో బిసర్టిఫికెట్లు పరీక్షల్లో ప్రతిభ కనపరిచారని కళాశాల ప్రిన్సిపాల్ యువరాజ్ తెలిపారు. 35వ ఆంధ్రా బెటాలియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షల్లో 34మంది విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. ఇందులో 27మంది ఏగ్రేడ్, బిగ్రేడ్ 10మంది ఉత్తీర్ణతసాధించినట్లు ఆయన తెలిపారు.ప్రతిభ కనపరచిన విద్యార్థులను కరస్పాండెట్ విజయభాస్కర్‌చౌదరి, ఈడి కీర్తినాదేళ్ళ, ప్రిన్సిపాల్, ఎన్‌సిసి అధికారి నవీన్‌కుమార్‌లు అభినందించారు.

## ఇంటింటా లబ్దిదారులతో ముఖాముఖి

కురబలకోట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :



నవరత్నాల్లో భాగంగా ప్రతి కుటుంబానికి మంజూరైన పథకాలను గురించి అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్దిదారులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం పల్లెబాటలో కార్యక్రమంలో భాగంగా అంగళ్ళుపంచాయితీల్లో నిర్వహించారు. గుర్రాలవారిపల్లె, మలిపెద్దిగారిపల్లె, ఆర్‌అండ్‌బికాలనీ, ఇందిరాపురంలో ఇంటింటా తిరిగి సమస్యలు గురించి ప్రస్తావించారు. కనీస సౌకర్యాలను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బైసాని జ్యోతి, ఎంపిపి దస్తగిరిసాబ్, అంగళ్ళు సర్పంచ్ పోరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి, మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిడిఓ దిలీఫ్‌కుమార్, గ్రామ సెక్రటరీ, ఎంజిటి ప్రసాద్, ఏపిఓ నీరజ, హౌసింగ్ ఏఈ వెంకటరెడ్డి, ఏఓ రాధ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వరలక్ష్మి వ్రతం పూజలు

### మహిళలకు వాయనాలు పంపిణీ

రామసముద్రం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :



రామసముద్రం మండలంలో శుక్రవారం వరలక్ష్మి వ్రతం పూజలు వైభవంగా జరిగాయి. పలు ఆలయాల్లోనూ, ఇళ్ళల్లో పూజలను భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఆలయాల్లో వరలక్ష్మివ్రతం పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ పూజల్లో పాల్గొన్న వారికితీర్థప్రసాదాలు అందజేశారు. శ్రావణమాసంలో హిందువుల ఇళ్ళన్నీ దేవాలయాలుగా మారుతాయన్నారు. ఈ నెలలో శ్రావణ శుక్రవారం రోజున వరలక్ష్మి వ్రతం ఎంతో ప్రాధాన్యత సంతరించుకొం దన్నారు. అష్టలక్ష్మిల్లో వరాలు ఇచ్చే తల్లి వరలక్ష్మి అని శ్రావణ శుక్రవారం ప్రతి ఒక్కరూ ప్రత్యేకంగా పూజిస్తారన్నారు.

## ఎంపిని కలసిన మండల నాయకులు



రామసముద్రం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :

ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని మండలంలోని వైసిపి నాయకులు శుక్రవారం తిరుపతిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొండూరు క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ పార్టీకి చేసిన సేవలను గుర్తించి జిల్లా కమిటీలో చోటు కల్పించినందకు ఎంపికి కృతజ్ఞతలు తెలుపుతూ ఎంపికి సన్మానం చేశారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ భాస్కర్‌గౌడు, కేశవరెడ్డి, నందరెడ్డి, సర్పంచ్ రాధాక్రిష్ణారెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 244 మంది కౌలుదారులకు రైతు భరోసా

దువ్వూరు, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:

మండలంలోని 15 గ్రామ సచివాలయాల పరిధిలో 244 మంది కైలుదారులకు రైతు భరోసా నిధులు మంజూరయ్యాయని మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. మండలంలో 454 మందికి కౌలుకార్డులుండగా వారిలో 212 మంది అర్హత లేదన్నారు. 244 మంది కౌలురైతులకు వైఎస్ఆర్ రైతు భరోసా ప్రస్తుతం రూ.7500 నిధులు వారి ఖాతాల్లో జమ చేశారన్నారు.

## హజరత్ సయ్యద్ అలీ బాద్షా హుసేని ఖాద్రీ స్వామి దర్గాలో అన్నదానం

కమలాపురం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:



కోగటం శ్రీశ్రీశ్రీ హజరత్ సయ్యద్ అలలీ బాద్‌షా హుసేనీ ఖాద్రీ స్వామి దర్గాలో మొదటి సారి దర్గా ఆవరణలో శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని అచ్చుకట్ల కలాం నిర్వహించారు. అన్నదానం చేయడం ఎంతో పవిత్రమైందన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు కలాం సాహెబ్, వెంకన్నపల్లె షరీఫ్ (ఇర్కార్) తదితరులు పాల్గొన్నారు.

## టీచర్స్ కాలీనలో సిసిరోడ్డుకు భూమిపూజ

ప్రొద్దుటూరు రూరల్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:



మండలంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని టీచర్స్ కాలనీలో 20 లక్షల రూపాయలతో నిర్మించతలపెట్టిన సిసి రోడ్డుకు శుక్రవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన మౌలిక వసతులు కల్పించడం శాసన సభ్యునిగా తన బాధ్యత అని వివరించారు. వార్డు సభ్యులు లక్ష్మి నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉండటం ప్రజల అదృష్టమన్నారు. నియోజకవర్గ పరిధిలో ప్రజా సమస్యలపై సత్వర పరిష్కారం చూపుతూ యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు సాన బోయిన శేఖర్ యాదవ్, వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, మాజీ కౌన్సిలర్ శౌరీ సుభాష్ రెడ్డి, పేరం బ్రహ్మానందరెడ్డి, కొత్తపల్లి మాజీ సర్పంచ్ గురుస్వామి పాల్గొన్నారు.

## మండలానికి 322 పింఛన్లు మంజూరు

దువ్వూరు, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:

మండల పరిధిలోని 15 గ్రామ సచివాలయాల పరిధిలో మొదటి, 2వ విడత కింద 322 మంది లబ్ధిదారులకు నూతనంగా పింఛన్లు మంజూరైనట్లు ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. సచివాలయాల వారీగా చిన్నసింగనపల్లెకు 24, అన్నపుసాత్రపుపల్లెకు 31, చింతకుంట-1, 2కు 40, దువ్వూరు 1, 2కు 38, గుడిపాడుకు 36, ఎడమడకకు 14, కానగూడూరుకు 19, కృష్ణంపల్లెకు 12, ఎర్రబల్లెకు 30, నీలాపురానికి 24, పెద్దజొన్నవరంకు 29, చల్లబసాయపల్లెకు 11, ఎక్కుపల్లెకు 14 పింఛన్లు మంజూరయ్యాయని వీటిని సెప్టెంబరు నెలలో పంపిణీ చేస్తామన్నారు.

## మాజీ సీఎంను కలిసిన అమీర్‌బాబు

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:



మంగళగిరిలోని తెదేపా జాతీయ కార్యాలయంలో శుక్రవారం తెదేపా జాతీయ అధ్యక్షులు మరియు మాజీ సీఎం నారాచంద్రబాబునాయుడును కడప తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం అమీర్‌బాబుకు నారా చంద్రబాబునాయుడు భరోసా కల్పించారన్నారు. కచ్చితంగా ఇక నుంచి ప్రతి ఒక్క నిమిషం ప్రజలతో ఉండి తెదేపా జెండా రెపరెపలాడించాలన్నారు.

## కండిషన్ బెయిల్‌కు సంబంధించి సాక్షాదారాలను ప్రవేశపెట్టేందుకు హాజరైన తెదేపా జాతీయ నేత

పీలేరు, సెప్టెంబరు 1 ప్రభాతవార్త:



అన్నమయ్య జిల్లా కురబలకో మండలం అంగళ్లు అల్లర్లుకు సంబంధించి తెదేపా అధినేత చంద్రబాబు సహా 20మంది నాయకులపై ముదివేడు పోలీసులు హత్యాయత్నం కేసులు నమోదుచేసిన విషయం తెలిసిందే ఈనేపథ్యంలో హైకోర్టు ఇటీవల మాజీ మంత్రి దేవినేని ఉమా, జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, చంద్రగిరి ఇన్‌చార్జి పులివర్తి నానిలకు కండిషన్ బెయిల్ మంజూరు చేసింది. అయితే బెయిల్‌కు సంబంధించి సాక్షాదారాలను ప్రవేశపెట్టేందుకు శుక్రవారం కిశోర్‌కుమార్‌రెడ్డి, పులివర్తి నానిలు తమ అనుచరులతో కలిసి మదనపల్లె రూరల్ సర్కిల్ కార్యాలయంకు హాజరైయ్యారు. సీఐ శివాంజనేయులు సమక్షంలో సాక్షాదారాలను ప్రవేశపెట్టి రిజిస్టర్‌లో సంతకాలు చేశారు. విషయం తెలుసుకున్న తెదేపా నాయకులు, కార్యకర్తలు సర్కిల్ కార్యాలయంకు రావడంతో కిటకిటలాడింది. ఈకార్యక్రమంలో తెదేపా శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్లపట్టా స్థలాల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తాం

చిట్వేలి, సెప్టెంబరు 1 ప్రభాతవార్త



చిట్వేలి మండల పరిధిలోని తిమ్మాయపాలెం పంచాయతీ గట్టుమీదపల్లెలో ఇళ్ల పట్టాల స్థలాల గుర్తింపులో తలెత్తిన సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని తహశిల్దారు శిరీష పేర్కొన్నారు. శుక్రవారం సదరు గ్రామ సర్పంచ్ తుపాకుల బాలసుబ్రమణ్యం చేసిన ఫిర్యాదు మేరకు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఫిర్యాదుదారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో తమకు కేటాయించిన ఇళ్ల పట్టాలకు స్థలాల హద్దులు చూపించాలని వారు కోరగా సదరు స్థలాన్ని పరిశీలించిన తహశిల్దారు శిరీష పూర్తి వివరాలు పరిశీలించి 20 రోజుల గడువు లోపల ఈ సమస్యను అధికమిస్తామని లబ్దిదారులకు హామీ ఇచ్చారు.కార్యక్రమంలో గ్రామ విఆర్ఒ, సర్వేయర్, సిబ్బంది పాల్గొన్నారు.

## తమిళనాడు గవర్నర్ నుంచి డాక్టర్ పట్టా అందుకున్న 'అనుపమ'

రాజంపేట అర్బన్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త



తమిళనాడులోని కొడైకెనాల్ మదర్‌తెరిసా మహిళా యూనివర్సిటీలో 'డైటీషియన్ అండ్ న్యూట్రీషియన్' కోర్సులో ఉత్తమ ప్రతిభ కనబరచిన రాజంపేటకు చెందిన ముదాం అనుపమ గవర్నర్ ఆర్ఎస్ రవి చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఐదేళ్ల కోర్సులో యూనివర్శిటి స్థాయిలో సిల్వర్‌మెడల్ సాధించడమేగాకుండా డిస్టింక్షన్‌లో ఉత్తీర్ణత పొందింది. ఈ సందర్భంగా అనుపమ మాట్లాడుతూ ప్రస్తుత జీవన విధానంలో ఎన్నో మార్పులు వస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతిఒక్కరు ఆరోగ్యంపై దృష్టి సారించి డైటీషియన్ అండ్ న్యూట్రీషియన్ విధానాలను పాటించాలన్నారు. ఆహార పద్ధతుల్లో మార్పులు, శరీరానికి అవసరమైన న్యూట్రీషియన్‌లు తీసుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన కుమార్తెను తల్లిదండ్రులు ముదాం రామచంద్ర, పార్వతిలు తదితరులు పాల్గొన్నారు.

## సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చు

### అరుణాచల రుద్రాక్ష స్వామీజీ

**రాయచోటి టౌన్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:**



సంకల్పంతో దేన్నైనా సాధించవచ్చని అరుణాచల రుద్రాక్ష స్వామీజీ తెలిపారు. శుక్రవారం రాయచోటి లోని ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి వీరభద్ర స్వామి ఆలయానికి విచ్చేసిన రుద్రాక్ష స్వామికి ఆలయ చైర్మన్ విజయమ్మ ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వీరభద్ర స్వామిని అమ్మవారిని దర్శించుకున్న అనంతరం చైర్మన్ విజయమ్మ పూజారులు భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయం యొక్క విశిష్టతలు గురించి స్వామి వారికి తెలియజేశారు. అనంతరం రుద్రాక్ష స్వామీజీ చేతుల మీదుగా అన్న ప్రసాద కార్యక్రమాన్ని భక్తులకు పంచి పెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఇంటి నందు అరుణాచల చిత్రపటాన్ని ఉచితముగా పంపిణీ చేస్తామన్నారు. అరుణాచలంలోని గిరిప్రదక్షిణ చేసిన వారి కోరికలను తీర్చే దేవాలయం అచల కుచులాంబికా దేవి సమేత అరుణాచల శివగిరి ప్రదక్షిణ చేసినవారికి మరింత మోక్షమార్గంలో అరుణాచల శివుడు నడిపిస్తారన్నారు. దక్షిణ కాశీగా పేరుందిన భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో నిత్య అన్నదానం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందదాయకమన్నారు. ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు దాతల సహకారంతో మరింతగా అభివృద్ధి చేయాలన్నారు. అరుణాచల గిరి ప్రదర్శన యొక్క ప్రాముఖ్యత గురించి అరుణాచల దేవాలయ గురించి, రమణ స్వామి గురించి ప్రవచనాలను వచ్చిన భక్తులకు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దశరథరామిరెడ్డి ఎండోమెంట్ ఈఓ ఆలయ సిబ్బంది భక్తులు భారీగా పాల్గొన్నారు.

## పూడికతీత పనులను తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:**

మండలంలోని కోణంపేట కు వెళ్లే మార్గంలో ని దొర్రిచెరువు సమీపం వద్ద జరుగుతున్న వెలిగల్లు కాలువలో పూడికతీత పనులు సత్వరమే పూర్తి చేసి మండలంలోని చెరువులకు నీరు అందించాలని అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అధికారులకు ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి లతో కలిసి దొర్రిచెరువు సమీపంలో జరుగుతున్న వెలుగల్లు కాలువలోని పూడికతీత పనులను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలివీడు మండలంతో పాటు లక్కిరెడ్డిపల్లె మండలంలోని అన్ని చెరువులకు వెలిగల్లు నీరు చేరేలా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపడుతూ పూడిక తీత పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఎక్కడైనా కాలువలకు రైతులు మోటార్లు వేయడం గాని , స్థానిక ప్రజలు కాలువలకు గండి కొట్టడం వంటి పనులు చేయకుండా వారికి ముందే సమాచారాన్ని చేరవేసే బాధ్యత అధికారులు తీసుకోవాలన్నారు. గాలివీడు మొదలుకుని లక్కిరెడ్డిపల్లె మండలంలోని చివరి చెరువు వరకు ప్రతి చెరువు కూడా వెలుగల్లు నీటిని నింపడంతో గ్రామాల్లో త్రాగునీటి సమస్యకు పరిష్కారం చూపిన వారం అవుతామని ఆయన తెలిపారు. సాగునీటికి కూడా కొరత లేకుండా ఉంటుందని ఈ విషయాన్ని మండలంలోని రైతులు, ప్రజలు గుర్తించి కాలువలకు గండ్లు కొట్టకుండా చూసుకుంటే అన్ని గ్రామాల ప్రజలకు నీరు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెలిగల్లు సిబ్బంది, వైయస్సార్సీపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాన్ని ఆపిన అధికారులు



**వీరబల్లి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:**

మండలంలోని సానేపాయ పంచాయతీ పెద్ద హరిజనవాడలోని వెంకటరమణ, సిద్దమ్మల కుమార్తె హేమలత (15) వివాహం జరుగుతుండగా విషయం తెలుసుకున్న మండల అధికారులు ఐసిడిఎస్ సూపర్వైజర్ సరస్వతమ్మ, ఎస్సై చంద్రమోహన్ లు వారిని మండలంలోని స్థానిక సచివాలయం వద్దకు పిలిపించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వివాహాన్ని ఆపారు. అనంతరం వారికి బాల్య వివాహాల పట్ల అవగాహన కల్పించారు. కనీస వివాహ వయసు 18 సంవత్సరాలు నిండిన తర్వాత పెళ్లి చేయాలని వారి తల్లిదండ్రులకు తెలిపారు. కార్యక్రమంలో పెద్దివీడు సర్పంచి నాగిరెడ్డి, పంచాయతీ సెక్రెటరీ చంద్రుడు, మహిళా పోలీస్ ప్రసన్న , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా అల్తాఫ్ హుసేన్

**పెండ్లిమర్రి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:**



మండలంలోని ఇటీవల ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి అనారోగ్యం కారణంగా సెలవుపై వెళ్లారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జడ్పీ సీఈవో సుధాకర్ రెడ్డి ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా అల్తాఫ్ హుసేన్‌కు బాధ్యతలు అప్పగించారు. జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించే వరకు అల్తాఫ్ హుసేన్ ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా వ్యవహరించాలని ఆదేశాలు అందాయి.

## స్పీడ్‌బ్రేకర్లు లేక తరచూ ప్రమాదాలు

**కలికిరి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:**



కలికిరి-కలకడ పెట్రోలు బంకు సమీపంలో స్పీడు బ్రేకర్లు లేకపోవడంతో ప్రతి నిత్యం వాహనదారులు అతి వేగంగా వచ్చి ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రమాదాలు జరిగి కొందరు మృత్యువాత పడగా మరికొందరు ఆసుపత్రుల పాలై వికలాంగులుగా మారారు. స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయాలని స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, గ్రామ పెద్దలు ఆర్‌అండ్‌బీ అధికారులకు విన్నవించడం కూడా జరిగింది. అయినా ఆర్‌అండ్‌బీ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. ఇటీవల ద్విచక్ర వాహనదారుడు ఆటోను ఢీకొనడంతో ఆటోలో ఉన్న ఇద్దరికి రక్తగాయాలయ్యాయి. ఇకనైనా ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి పెట్రోలు బంకు ముందు స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేసి ప్రమాదాలు అరికట్టాల్సి ఉంది.

## పండగ వాతావరణంలో నూతన పెన్షన్లు పంపిణీ



**పులివెందుల రూరల్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :**

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వం అందించిన నూతన పెన్షన్లను శుక్రవారం మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పండుగ వాతావరణంలో పంపిణీ చేశారు. ఇందులో భాగంగా మున్సిపాలిటీకి 395 కొత్త పెన్షన్లు మంజూరయ్యాయి. వీటిని ఆయా కౌన్సిలర్ల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు.కార్యక్రమంలో సిబ్బంది, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**దువ్వూరు, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:**

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా సీఎం జగన్ పాలన సాగిస్తున్నారని మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఐ.బయనపల్లె గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించారు. గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు ప్రజల గుండెల్లో చెరగని ముద్రలా ఉన్నాయన్నారు. మరోమారు సీఎంను చేయాలని కోరారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల ద్వారా జరిగిన లబ్ధిని వివరించారు. ప్రతి ఇంట్లో అమ్మఒడి, రైతు భరోసా, వైఎస్ఆర్ చేయూత, వైఎస్ఆర్ ఆసరా, ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా తదితర వాటిని ప్రజలకు వివరించారు. ప్రభుత్వం మంచి చేసి ఉంటే సీఎంగా జగన్‌ను మళ్లీ ఆశీర్వదించాలన్నారు. ఎంపీ నిధులతో సుమారు రూ.6లక్షలతో నిర్మించిన మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం కొంత మంది రైతులు కేపీ ఉల్లి పంటను కొనుగోలు చేసేందుకు మైదుకూరులో మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని రైతులు కోరారు. ఈ విషయాన్ని ఫోన్ ద్వారా కడప ఎంపీ అవినాష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కేంద్ర వ్యవసాయశాఖామంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఈ ఏడాది కచ్చితంగా నాఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తామన్నారు. కార్యక్రమంలో మైదుకూరు సమన్వయకర్త నాగిరెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జడ్పీటీసీ కృష్ణయ్య సర్పంచ్ నరసింహారెడ్డి, ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దారు రమాకుమారి, ఇతర మండల అధికారులు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కరిస్తాం

### ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



**పీలేరు,సెప్టెంబరు 2 ప్రభాతవార్తః**

ప్రజలకు ఇబ్బంది లేకుండా ఇందిరమ్మ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కరిస్తామని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన కాకులారంపల్లె పంచాయతీ ఇందిరమ్మ కాలనీలోని నాలుగు వీధుల్లో పర్యటించి సంక్షేమ పథకాలు లబ్దిపొందుతున్న ప్రజలతో మాట్లాడారు. చాలామంది మురుగునీటి కాలువలు, తాగునీటి సమస్య పరిష్కరించాలని ప్రస్తుతం ఉన్న నీటి పథకం బోర్లలో భూగర్భ జలాలు అడుగంటాయని దీంతో వారానికి ఒకసారి మాత్రమే కొళాయలు ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారని తెలిపారు.దీంతో ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా గ్రామీణ నీటిసరఫరా ఏఈ నాగరాజనాయక్‌ను పిలిపించి నీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వ పరంగా వచ్చే నిధులను సత్వరం వినియోగించాలని ఆదేశించారు. సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందజేస్తున్న సీఎంను మళ్లీ రాష్ట్ర సీఎంగా చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాథరెడ్డి తనయుడు రాకేష్‌రెడ్డి ,ఏఎంసీ వైస్ చైర్మన్ రమేష్‌రెడ్డి, సర్పంచి హరిణి, ఎంపీటీసీ సభ్యులు అమర్నాదరెడ్డి, మాజీ సర్పంచి సురేష్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మహితానంద్, ఎంపీడీఓ మురళీమోహన్‌రెడ్డి, డి.టి. సుబ్రమణ్యం, వీఆర్వో రవి, తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## పశుసంవర్ధకశాఖ డిప్యూటి డైరెక్టర్‌గా భాస్కర్‌రావు



**రాజంపేట అర్బన్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త**

రాజంపేట పశుసంవర్ధకశాఖ డిప్యూటి డైరెక్టర్‌గా వై.విజయభాస్కర్‌రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. తాడేపల్లెగూడెంలో పనిచేస్తున్న ఆయనను పదోన్నతి ఇచ్చి డిప్యూటి డైరెక్టర్‌గా ఇక్కడకు పోస్టింగ్ ఇచ్చారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ కె.ప్రతాప్, సురేష్‌రాజు, కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి పుష్పగుచ్చాలు అందజేశారు.

## శివాలయంకు మంచినీటి శీతల యంత్రం వితరణ

**చిట్వేలి, సెప్టెంబరు 1 ప్రభాతవార్త**



చిట్వేలి గ్రామ పరిధిలోని శివాలయంకు చిట్వేలి మానవతా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సాయిరాం స్వీట్స్ అండ్ బేకరి సంస్థ యజమాని కరీంభాయి గారి సాయిరాం తన తండ్రి మునిస్వామి ఎనిమిదో వర్ధంతి సందర్భంగా తన జ్ఞాపకార్థం శీతల యంత్రాన్ని వితరణ ఇచ్చారు. దేవాలయంలో భక్తులకు ఈ పరికరం ఎంతగానో ఉపయోగపడుతుందని తన సేవను పలువురు కొనియాడారు. మానవతా బాధ్యులు సాయిరాం, మునిరావు, వీరాంజనేయులు రాజు, సురేంద్రస్వామి, ఉపాధ్యాయులు కామాటం వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ శ్రీనివాసులరెడ్డి, సుధీర్‌రెడ్డిబాబు, పృధ్వి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలంతా తెలుగుదేశం వైపే



**బద్వేల్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రజలంతా తెలుగుదేశం వైపు ఎదురుచూస్తున్నారని జిల్లా పార్టీ అధ్యక్షులు లింగారెడ్డి అన్నారు. శుక్రవారం 30 వార్డులో తెలుగుదేశం భవిష్యత్ గ్యారంటీ అనే కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ యువనేత రితీష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. విజయమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి పాలన అంతమయ్యే రోజులు దగ్గరకు వచ్చాయన్నారు. చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వైసీపీ చేస్తున్న అరాచకాలను ఎండకట్టేందుకు రాబోయే ఎన్నికల్లో ప్రజలంతా తెలియక మొగ్గుచూపేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతూ మేనిఫెస్టో విడుదల చేశారు అన్నారు. తెలుగుదేశం భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం వల్ల ప్రజల్లో అవగాహన వచ్చిందని రాబోయే రోజుల్లో ప్రజలంతా వైసీపిని ఎండగట్టి తెలుగుదేశం వైపు మొగ్గు చూపుతారని వారన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో దౌర్జన్యాలు ఎక్కువైయని అన్నారు. భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించి ఎన్నికల సమయానికి సత్తా చాటుతామని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముక్కా రూపానందరెడ్డి ట్రస్ట్ ద్వారా ఆధ్యాత్మిక రంగానికి పెద్దపీట



**ఓబులవారిపల్లె, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:**

రైల్వేకోడూరు నియోజకవర్గంలోని పుల్లంపేట మండలంలోని వల్లూరుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మాతమ్మ దేవాలయానికి శుక్రవారం ఓబులవారిపల్లి మండలానికి చెందిన ముక్కా రూపానందరెడ్డి ట్రస్ట్ ద్వారా ముక్కా రూపానందరెడ్డి చేతులు మీదుగా లక్ష రూపాయలు చెక్కును విరాళంగా గ్రామ ప్రజలకు అందజేసి దైవత్వాన్ని చాటుకున్నారు. ఆధ్యాత్మికంగానూ, వైద్య విద్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ఎంతో ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకొని ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తిరుపాల్, వేణుగోపాల్‌రెడ్డి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## గద్దరన్న సంస్మరణ సభను విజయవంతం చేయండి

### బాస్ నేత పాలకుంట శ్రీనివాసులు

**పీలేరు, సెప్టెంబరు 1 ప్రభాతవార్తః**



సెప్టెంబరు 3 వ తేదీన పుంగనూరు టౌన్, అంబేద్కర్ భవనం నందు జరిగే ప్రజా యుద్దనౌక గద్దర్ అన్న సంస్మరణ సభను జయప్రదం చేయాలని బాస్ సేన జిల్లా కోకన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు , బాస్ కార్యాలయంలో నాయకులతో కలిసి సంస్మరణ కరపత్రాలను ఆవిష్కరించారు.అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ శ్రీగుమ్మడి విటర్‌రావు మెదక్ జిల్లా తుప్రాన్ గ్రామంలో శేషయ్య, లక్ష్మమ్మ దంపతులకు జన్మించి నిజామాబాద్ జిల్లాలో ప్రాథమిక విద్య పూర్తిచేసి ఉస్మానియా యూనివర్శిటీ నందు ఇంజినీరింగ్ విద్య అభ్యసించి కమ్యూనిస్టు సిద్ధాంతం పట్ల ఆకర్షితులై జననాట్య మండలిని స్థాపించి తన ఆటపాటలతో ప్రజలను చైతన్య పరుస్తూ గద్దర్‌గా ప్రపంచానికి పరిచయమైన వ్యక్తి అని కొనియాడారు. సంస్మరణ సభకు ముఖ్య అతిథిగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు ఎన్ రెడ్డెప్ప హాజరవుతారన్నారు. వీరితో పాటు రాష్ట్ర స్థాయిలో ఉద్యమాలు చేసిన పలు ప్రజా సంగ నాయకులు హాజరవుతారని కావున గద్దర్ అన్న అభిమానులు గద్దర్ అన్నకు ఘన నివాళులు అర్పించి జయప్రదం చేయవలసిందిగా వీరు కోరారు. ఈకార్యక్రమంలో బాస్ నాయకులు ముల్లంగి కష్ణయ్య, నాయకులు మల్లికార్జున, హరినాథ, గురవయ్య, చంద్రయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఆంజనేయులు ఎన్నిక జిల్లాకు గర్వకారణం

### మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్ రెడ్డి



**రాయచోటి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :**

రాయచోటి పట్టణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు ఆంజనేయులు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం అన్నమయ్య జిల్లాకు గర్వకారణం అని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి అన్నారు రాయచోటి పట్టణం లోని ఆంజనేయులు స్వగృహానికి శుక్రవారం రమేష్ కుమార్ రెడ్డి వెళ్లి ఆంజనేయులు దంపతులను దుశ్శాలువలు కప్పి పుష్ప గుచ్చం అందజేశారు ఈ సందర్భంగా రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పేద పిల్లల ఆర్థిక స్థితిని అర్థం చేసుకొని వారి చదువులకు ఊతమిస్తున్నారు. క్రమశిక్షణ అలవరుస్తూ విద్యార్థులకు జీవిత కర్తవ్యాన్ని బోధిస్తున్నారు. అందుకే ఈ ఉపాధ్యాయుడు అందరికి ఆదర్శమయ్యారు. తాజాగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారని రమేష్ కుమార్ రెడ్డి చెప్పారు. కేవలం పాఠాలు చెప్పి పనైపోయిందనుకునేవారు కాదు పాఠశాల అభివృద్ధికి పిల్లల భవిష్యత్తుకి బంగారు బాటలు వేసేందుకు నిరంతరం తపించే కొందరు టీచర్లు ఉంటారు వారిలో ఆంజనేయులు కూడా ఒకరు. ఒక్క సిరా చుక్క లక్ష మెదడులకు కదలిక... అన్న కాళోజి మాటలు నాకెంతో స్ఫూర్తి అనే ఆయన పిల్లలకు పాఠాలు చెప్పడంతోనే నా పని పూర్తయింది అనుకోకుండా విద్యార్థులను గమనించుకుంటూ వారి వ్యవహార శైలిపై కూడా ఒక కన్ను వేస్తూ క్రమశిక్షణ అలవర్చుకునేలా దగ్గరుండి అడుగులు వేయించారని రమేష్ కుమార్ రెడ్డి చెప్పారు 32 ఏళ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో ఆంజనేయులు విద్యాబోధన ఆహ్లాదకర వాతావరణంలో పాఠాలు నేర్పించడం సొంత డబ్బులు వ్యయం చేసి పాఠశాలలో ల్యాబ్ ఏర్పాటు చేసి విద్యార్థులకు పాఠాలు బోధించడం మట్టితో పర్యావరణ అనుకూల వస్తువులను విద్యార్థుల చేత చేయించడం అభినందనీయం ఆదర్శనీయం అన్నారు. ఇదే స్ఫూర్తితో విద్యార్థినీ విద్యార్థులకు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు మరింత కృషి చేయాలని రమేష్ కుమార్ రెడ్డి కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి గాజుల ఖాదరభాష రూరల్ అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి రాష్ట్ర పాల ఏకరి కన్వీనర్ శివ ప్రసాద్ నాయుడు రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు గుర్రం సుబ్బయ్య శివరాం నారాయణస్వామి చంద్ర పాల్గొన్నారు

## నేడే రాజంపేటలో మహా రక్తదాన శిబిరం

**రాజంపేట అర్బన్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త**

జనసేనాని పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా శనివారం మన్నూరులోని జనసేననేత యల్లటూరు శ్రీనివాసరాజు కార్యాలయంలో మహా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నారు. పెద్దఎత్తున జనసైనికులు రక్తదానం చేసేందుకు ముందుకు రావడంతో పవన్‌కళ్యాణ్ పుట్టినరోజున రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు శ్రీనివాసరాజు పేర్కొన్నారు. పవన్‌కళ్యాణ్‌ను ఆశీర్వదించాలని మన్నూరు ఎల్లమ్మ ఆలయంలో ఉదయం 8.30 గంటలకు పూజా కార్యక్రమాన్ని అనంతరం పార్టీ కార్యాలయంలో పార్టీ పతాకావిష్కరణ, 9.30 గంటల నుంచి రక్తదాన శిబిరం ప్రారంభమవుతుందన్నారు. అనంతరం పవన్‌కళ్యాణ్ అభిమానుల మధ్య జనసేనాని పుట్టినరోజు వేడుకలు అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌పై అవగాహన ర్యాలీ



**నందలూరు, సెప్టెంబరు 1 ప్రభాతవార్త**

నందలూరు మండలంలోని జూనియర్ సివిల్‌కోర్టు ఆవరణంలో జూనియర్ న్యాయమూర్తి, మండల లీగల్ సర్వీస్ చైర్మన్ కె.లత ఆధ్వర్యంలో ఈనెల 9న జరిగే జాతీయ లోక అదాలత్ గురించి సైకిల్ ర్యాలీ, అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజీ కాబడిన క్రిమినల్, సివిల్ కేసులను ఇక్కడ పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు. పోలీసులు, న్యాయవాదులు కక్షదారులకు అవగాహన కల్పించాలని కోరారు. నాగిరెడ్డిపల్లె ఐస్ ఫ్యాక్టరీ నుంచి బస్టాండ్ కూడలి వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు.

## అధికారులు విధిగా ప్రజలకు సేవలందించాలి

### మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే కొరముట్ల



**చిట్వేలి, సెప్టెంబరు 1 ప్రభాతవార్త**

ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా అధికారులు పని చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. ఎంపిపి టంగుటూరి చంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల వద్దకే పాలన అన్న లక్ష్యంతో సచివాలయ వ్యవస్థ ఏర్పాటు, అన్నిరకాల సేవలను ఒకేచోట నిర్వహించే విధంగా పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికి చెందాల్సిన సంక్షేమ ఫలాలను, ప్రజా సమస్యలను త్వరితగతిన తీర్చడంలో అధికారులు విధిగా చొరవ చూపాలన్నారు. ఇటీవల అకాల వర్షంతో నష్టపోయిన రైతులకు జగన్‌మోహన్‌రెడ్డి లబ్ధి చేకూరుస్తున్నారని తెలిపారు. కాగా మండల సర్వసభ్య సమావేశాలను నిర్వహించడమే తప్ప ప్రజా సమస్యలు తీరడం లేదని, సభలో పలువురు ఆరోపించారు. సంక్షేమ ఫలాల పంపిణీ తప్ప, గ్రామాల్లో అభివృద్ధి మరచారని ప్రజాప్రతినిధులు పాత్ర శూన్యమైపోయిందని దుయ్యబట్టారు. అన్నిశాఖల అధికారులు తమ శాఖల పరిధిలో చేపట్టిన పనులను వివరించారు.కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులురెడ్డి, సీనియర్ నాయకులు ఎల్‌వి మోహన్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మలిశెట్టి వెంకటరమణ, ఉప ఎంపిపి సుబ్రమణ్యంరెడ్డి, లింగం లక్ష్మీకర్, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, తహశిల్దారు శిరీషా, ఎంపిడిఒ శివరామిరెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

## నూతనంగా మంజూరైన పెన్షన్లను అందజేసిన వార్డు కౌన్సిలర్లు

**బద్వేల్ అర్బన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :**



బద్వేల్ మున్సిపాలిటీ 21,22,వ వార్డులలో కొత్తగా మంజూరైన వితంతు,వృద్ధాప్య, వికలాంగ పెన్షన్లను శుక్రవారం 22,వార్డు కౌన్సిలర్ భూమిరెడ్డి ఓబుల్ రెడ్డి 23,వార్డు ఇంచార్జ్ నాగిరెడ్డి శంకర్ రెడ్డి చేతులు మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 4, సంవత్సరాలుగా జగనన్న పరిపాలన లో ఈ రాష్ట్ర%శీ% సుభిక్షంగా ఉన్నదని, పేదల కు మేలు జరగాలంటే రాబోయే రోజుల్లో కూడా మనం జగనన్నను గుర్తుపెట్టుకుని వైసీపీకి భారీ మెజారిటీ అందించాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గతంలో ఎన్నడు ఏ ప్రభుత్వంలో లేని విధంగా సుపరిపాలన అందిస్తున్నారని ప్రజాసంక్షేమ ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలు ప్రజల ఇంటి వద్దకే చేరే విధంగా సచివాలయ వ్యవస్థను తీసుకురావడం జరిగిందన్నారు, వితంతు, వికలాంగుల, వృద్ధాప, నూతన పెన్షన్లను వార్డులలో పలువురికి అందజేయడం జరిగింది , ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది వాలంటరీస్ తో పాటు పలువురు పాల్గొన్నారు

## గడప గడప అర్జీలను త్వరితగతిన పరిష్కరించండి



**మదనపల్లె, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :**

పట్టణంలో ఇటీవల నిర్వహించిన గడప గడప కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఎమ్మెల్యే నవాజ్‌బాషా కోరారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో పట్టణంలో 37వార్డులకు సంబంధించి సచివాలయాల వారీగా ఆయా వార్డు కౌన్సిలర్ల సమక్షంలో ఎమ్మెల్యే సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడపలో ప్రజలు విన్నవించిన సమస్యల పరిష్కారానికి ఉద్యోగులు చొరవ చూపాలన్నారు. అదే విధంగా ప్రజ అవసరాల మేరకు వార్డులో మంజూరు చేసిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలన్నారు. సమస్యల పరిష్కరిండంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడప కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అదే విధంగా ప్రతి సచివాలయ పరిధిలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. పనుల కూడా నాణ్యతగా జరిగేలా చూడాలన్నారు. నవరత్న పథకాలకు సంబంధించి అర్హులైన ప్రతి ఒక్కరికి మంజూరు చేయాలన్నారు. అర్హులుగా ఉండి పథకాలు పొందని వారు మళ్లీ ధరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించాలన్నారు. ముఖ్యంగా హౌసింగ్, పెన్షన్లు అర్హులకు దక్కాలన్నారు. ఈ సమావేశంలో ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, రాష్ట్ర ఖనిజ సంపద ఛైర్‌పర్సన్ షమీంఅస్లాం, వైస్‌ఛైర్మెన్‌లు జింకాచలపతి, నూర్ అజాం, కమీషనర్ ప్రమీల కౌన్సిలర్లు పాల్గొన్నారు.